


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 08-08-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 282 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## నీరజ్ చోప్రా అద్భుతం.. భారత్‌కు ‘గోల్డెన్’ ముగింపు



వార్త 8లో...

### చరిత్ర సృష్టించిన భజరంగ్ పూనియా..



వార్త 8లో...

### భజరంగ్ పునియాకు కాంస్య పతకం

# ఖాదీ అభివృద్ధికి కేంద్రం కృషి

### - కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్





శ్రీకాకుళం : దేశంలోని ఖాదీ పరిశ్రమను ప్రోత్సాహించి చేనేత కార్మికులు ఆర్థికంగా నిలదొక్కుకొనేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. అందులో భాగంగా జాతీయ చేనేత దినోత్సవాన్ని భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించినట్లు చెప్పారు. శనివారం జిల్లా పర్యటనలో భాగంగా పొందూరులోని ఆంధ్ర ఫైన్ ఖాదీ కార్మిక అభివృద్ధి సంఘం భవనంలో జరిగిన జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత నూలు వడుకు యంత్రాలను పరిశీలించి, వివరాలను నేత కార్మికులను అడిగి తెలుసుకున్నారు. కార్మిక సంఘ భవనం ఆవరణలో నూతనంగా నిర్మించనున్న ఖాదీ కార్మికుల సామూహిక షెడ్ కు ఆమె శంకుస్థాపన చేశారు. తదుపరి నేత కార్మికులు మర యంత్రాలు ద్వారా వస్త్రాలను రూపొందిస్తున్న విధానాన్ని పరిశీలించిన ఆమె వస్త్రాల తయారీకి సంభందించిన పూర్తి వివరాలు ఆమె అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఏర్పాటుచేసిన వస్త్ర ప్రదర్శనను తిలకించి, ప్రాంగణంలో మొక్కను నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చేనేత కార్మికులు పడుతున్న కష్టాలను దూరం చేసి, వారిని ఆర్థికంగా ఎదిగేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. దేశవ్యాప్తంగా చేనేత మెగా క్లస్టర్లను ఏర్పాటుచేసి వారిని ప్రోత్సహించేలా కార్యక్రమాలను రూపొందించామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. జిల్లాలోని పొందూరు ఖాదీకి ప్రత్యేకత ఉందని, అయితే ఇక్కడ మెగా చేనేత క్లస్టర్ ఏర్పాటు కాకపోవడానికి నేత కార్మికుల సంఖ్య తగ్గడమే అని చెప్పారు. కావున ఆ సంఖ్యను పెంచుకొని మెగా క్లస్టర్లను ఏర్పాటుచేసుకోవాలని ఆమె కార్మికులకు పిలుపునిచ్చారు. తొలుత ఆంధ్ర ఫైన్ ఖాదీ కార్మిక అభివృద్ధి సంఘానికి రూ.18 లక్షల చెక్కును ఆమె అందించారు. అలాగే భవన నిర్మాణానికి చెందిన ధ్రువీకరణ పత్రాలను ఆమె సంఘ ప్రతినిధులకు అందజేశారు.

ఈ పర్యటన కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం, రాజ్యసభ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, జి.వి.ఎల్. నరసింహా రావు,ఉత్తరాంధ్ర శాసన మండలి సభ్యులు పి.వి.ఎన్. మాధవ్, దువ్వాడ శ్రీనివాస్,ఎచ్చెర్ల శాసన సభ్యులు గొర్లె కిరణ్ కుమార్, వీవర్స్ సెల్ రాష్ట్ర సభ్యులు బండారు జై ప్రతాప్ కుమార్,కేంద్ర అదనపు కార్యదర్శి సంజీవ్ కౌశిక్,ఖాదీ గ్రామ పరిశ్రమ కమీషన్ ఆర్థిక సలహాదారు ఆషిమా గుప్త,జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్, ఎస్.పి అమిత్ బర్దార్,టెక్కలి సబ్ కలెక్టర్ వికాస్ మర్మాట్, సంయుక్త కలెక్టర్ ఆర్.శ్రీరాములునాయుడు, ఖాదీ పరిశ్రమ సంచాలకులు ఎస్.రఘు, సౌత్ జోన్ డిప్యూటీ సి.ఇ. ఓ ఆర్.ఎస్.పాండే,బి.సి.కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు జి.రాజారావు, ఆంధ్ర ఫైన్ ఖాదీ కార్మిక అభివృద్ధి సంఘం అధ్యక్షులు జి.కె.ప్రసాదరావు, కార్యదర్శి దండ వెంకటరమణ, గ్రామ సర్పంచ్ రేగిడి లక్ష్మి , ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నీరజ్, భజరంగ్‌లను అభినందించిన సీఎం జగన్



అమరావతి: టోక్యో ఒలింపిక్స్‌లో స్వర్ణంతో ఘనమైన ముగింపు ఇచ్చిన భారత అథ్లెట్ నీరజ్ చోప్రాను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అభినందించారు.

జావెలిన్ త్రో ఫైనల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన నీరజ్ చోప్రా స్వర్ణం గెలిచిన సంగతి తెలిసిందే. శనివారం జరిగిన జావెలిన్ త్రో తుది పోరులో నీరజ్ చోప్రా 87. 58 మీటర్ల దూరం విసిరి చరిత్ర సృష్టించాడు.

రెజ్లింగ్ 65 కేజీల ఫ్రీస్టైల్ విభాగంలో సెమీస్‌లో ఓడినప్ప టికి కాంస్య పతక పోరులో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించాడు. తన ప్రత్యర్థి కజకిస్తాన్‌కు చెందిన రెజ్లర్ దౌలత్ నియాజ్‌బెకోవ్‌కు కనీస అవకాశం ఇవ్వకుండా 8-0 తేడాతో చిత్తుగా ఓడించి.. భారత్‌కు ఆరో పతకాన్ని అందించాడు. ఈ నేపథ్యంలో ఏపీ సీఎం జగన్ భజరంగ్ పూనియాకు అభినందనలు తెలిపారు.

అదే సమయంలో టోక్యో ఒలింపిక్స్ రెజ్లింగ్ విభాగంలో కాంస్యం సాధించి కొత్త అధ్యాయం లిఖించిన భజరంగ్ పూనియాను సీఎం వైఎస్ జగన్ కొనియాడారు.

అత్యు త్తమ ప్రదర్శన, అంతర్గత బలం కన బరచి.. దేశానికి పతకం సాధించావని భజరంగ్ పూని యాను సీఎం జగన్ అభినందించారు.

## కోవిడ్ నిబంధనలు విధిగా అమలు చేయండి

- ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్ ఎ.మల్లిఖార్జున
- ఆర్.కె. బీచ్‌లో సెలవు రోజుల్లో కర్ఫ్యూ అమలు



విశాఖపట్టణం : రోజు రోజుకూ కోవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో బహిరంగ ప్రదేశాల్లో, పర్యాటక స్థలాల్లో ప్రజల రాకపై ఆంక్షలు విధించాలని, ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన కోవిడ్ నిబంధనలను విధిగా అమలు చేయాలని పోలీసు, వీఎంఆర్‌డీఏ, మున్సిపల్ అధికారులను ఆదేశిస్తూ జిల్లా కలెక్టర్ ఎ. మల్లిఖార్జున శనివారం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో కోవిడ్ నిబంధనలను అందరూ విధిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇక నుంచి ఆర్.కె. బీచ్‌లో ప్రతి శనివారం, ఆదివారం ఇతర సెలవు దినాల్లో

తరువాయి 2లో..

## ‘నేతన్న నేస్తం’తో ఆగిన ఆత్మహత్యలు

### చేనేత వస్త్రాలకు బ్రాండ్ క్రియేట్ చేస్తామని వెల్లడి
### విజయవాడలోని ఆప్కో భవన్‌లో జాతీయ చేనేత దినోత్సవం

విజయవాడ: ‘నేతన్న నేస్తం’ పథకంతో చేనేత కార్మికుల ఆత్మహత్యలు ఆగిపోయాయని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. జాతీయ చేనేత దినోత్సవం విజయవాడలోని ఆప్కో భవన్‌లో శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. భారతీయతకు గుర్తింపు చేనేత అని తెలిపారు. ప్రభుత్వ సాయంతో చేనేతలు నిలబడే ప్రయత్నం చేయాలని సూచించారు. చేనేతరంగం మన ప్రస్థానం.. మరో ప్రస్థానంగా మార్చుతాయని పేర్కొన్నారు. మా బట్టలు మేమే తయారుచేసుకుంటాం.. మా సంప్రదాయ వస్త్రాలు మేం

తరువాయి 2లో..




## జీవో 198 రద్దు చేయాలంటూ కౌన్సిల్ లో ప్రతిపక్షాల నిరసన





విశాఖపట్నం : విలువ ఆధారంగా ఆస్తి పెన్ను పెంపు లక్ష్యంగా జీవీఎంసీ ప్రత్యేక కౌన్సిల్ కొన సాగింది. నివాస స్థలాలపై 0. 12శాతం ..నాన్ రెసిడెన్షియల్ పై 0.30శాతం.. ఖాళీ స్థలాలపై 0.05శాతం పన్ను పెం చుతూ జీవీఎంసీ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ప్రతిపక్షాల ఆందోళన నేపథ్యంలో మేయర్ గొలాగాని హరి వెంకట కుమారి అధ్యక్షతన కమిషనర్ జి.సృజన ఆధ్వర్యంలో అజెం డా ప్రకటించగా.. పన్ను పెంపును అధికార పార్టీ సభ్యులు అది సబబే అని ముగించారు. జీవో 198ను వెంటనే రద్దు చేయాలంటూ ప్రతిపక్ష కార్పొరేటర్లు తొలి నుంచీ ఆక్షేపించారు. మొత్తానికి అధికార పార్టీ సభ్యుల మద్దతుతో

తరువాయి 2లో..

# నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన



ములగాడ : విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం 63వ వార్డు కాకరలోవ ప్రాంతంలో నూతనంగా నిర్మించబోయే విద్యుత్ సబ్ స్టేషన్ కొరకు వార్డ్ కార్పొరేటర్ గల్లాచిన్న , వార్డు వైకాపా అధ్యక్షులు పిలక రామ్మోహన్రెడ్డి అధికారులతో రాష్ట్ర విద్య, సంక్షేమం మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే, పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ మళ్ళ విజయ ప్రసాద్ స్థల పరిశీలన చేశారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్, ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్,ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ విజయప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పక్కా ప్రణాళికతో రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం కోసం పడుతున్నారన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో స్థానికులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాపా హోమ్ లో దుప్పట్లు వితరణ



సీతమ్మధార : ధర్మాల ఫౌండేషన్స్ ఆధ్వర్యంలో ధర్మాల లక్ష్మణ రెడ్డి (డి.ఎల్ రెడ్డి)చారిటబుల్ ట్రస్ట్ ప్రారంబోత్సవం సంధర్బంగా దుప్పట్లు పంపిణీ కార్యక్రమం పాపా హోమ్ లో నిర్వహించారు.శనివారం సీతమ్మధార లో గల పాపా హోమ్ వద్ద జరిగిన కార్యక్రమంలో ధర్మాల ఫౌండేషన్స్ అధ్యక్షులు ధర్మాల ఆనంద్ కుమార్ రెడ్డి దుప్పట్లు పంపిణీ చేశారు .ఈ సందర్బంగా ఆనంద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలు తో పాటు సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్న ఆలోచన తో డి. ఎల్.రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఆర్థిక సాయం తో పాటు స్కాలర్ షిప్ లు అందజేయనున్నామన్నారు .వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చేవారికి ప్రతిభా పురస్కార్ అవార్డులు అందజేస్తామన్నారు .నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఈసందర్భంగా పాపా హోమ్ లో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో డ్.రామకృష్ణారెడ్డి జి.తరుణ్ కృష్ణకాంత్ రెడ్డి హనీష్ తదితరులు పాల్గున్నారు.

## ఆస్తిపన్ను పెంపుదలకు జారీచేసే
## 196 197 198 జీవో రద్దు చేయాలని సీపీఐ ధర్నా

భీమునిపట్నం : మెట్రో వాయిస్ ప్రతినిధి రాష్ట్రప్రభుత్వం ఆస్తిపన్ను పెంపుదలకు జారీ చేసిన 196 197 198 జీవోను రద్దు చేయాలని సిపిఐ పార్టీ భీమిలి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో తగరపువలస లో ధర్నా నిర్వహించారు ముందుగా చిట్టివలస లేబర్ వెల్ఫేర్ సెంటర్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిపిఐ జిల్లా నగర కార్యవర్గ సభ్యులు అల్లు బాబురావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు పై 0 15 శాతం నివా సే త ర వ్యాపార వాణిజ్య సంస్థలపై 03 శాతం ఖాళీ స్థలాలపై 0 ఐదు శాతం పన్నులు చెల్లించాలని నోటిఫికేషన్ జారీ చేశారని అన్నారు అంతేకాకుండా చెత్త సేకరణ పన్ను 120 రూపాయలు యూజర్ చార్జీలు ఇంటి కులాయి పన్నులు పెంచుటకు ఏర్పాటు చేస్తున్నారని ఇవి మధ్య తరగతి కుటుంబాలపై మోయలేని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు జీవోలు వెంటనే ఇంకా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ సమితి సభ్యులు దుంప శ్రీనివాసరావు ఏఐటీయూసీ నాయకులు కొండపు ఈశ్వర్ రావు మాజీ కౌన్సిలర్లు చిల్ల నరసింహులు సోమరాజు వీర్రాజు కానూరు రాంబాబు పళ్ళ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్తులకు సర్ది చెప్పిన ఎమ్మెల్యే అధీప్‌రాజు



సబ్బవరం : సబ్బవరం మండలం చిన్నయ్య పాలెం గ్రామంలో శనివారం ఎన్‌హెచ్-16 రోడ్ విస్తరణలో భాగంగా సామాజిక భవనం కుల్చివేయడానికి సిద్ధపడిన అధికారు లతో వాగ్వాదానికి దిగిన స్థానిక గ్రామ ప్రజలు.. ఈ మేర కొంత ఘర్షణ వాతావరణం చోటు చేసు కోవడంతో స్థానిక ఎమ్మెల్యే అయిన అన్నంరెడ్డి అదీప్ రాజ్ స్వయంగా అక్కడికీ వెళ్లి స్థానికులు మరియు అధికారులతో చర్చించి, సమన్వయం కలిపించారు.. ఈ సందర్భంగా భాదితులు ఎవరికి ఎటువంటి నష్టం కలగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

అవసరమైతే తన సొంత నిధులతో నూతన భవనాన్ని నిర్మిస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో....

ఎన్‌హెచ్-16 ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ హేమలత, ఎంఆర్ఓ రమాదేవి, సిఐ చంద్ర శేఖర్, కోటాన రాము తుంపాల అప్పారావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

### వీఆర్వో అక్రమాలపై విచారణ జరిపించాలంటూ
## గాజువాక తహసీల్దార్ కి వినతి



గాజువాక: మండల తహసీల్దార్ కార్యాలయం పరిధిలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగి త్రినాథ్ అవినీతి అక్రమాలపై గాజువాక మండలం తాసిల్దార్ లోకేశ్వరరావు కు కౌన్సిల్ సిటిజెన్స్ రైట్స్ ( ఆర్ టి ఐ ) విశాఖ జిల్లా సోషల్ ప్రతినిధి కాకుల శివ కుమార్ శనివారం వినతి పత్రం అందజేశారు. వడ్లపూడి, కూర్మన్నపాలెం తదితర ప్రాంతాలలో భూ ఆక్రమణకు పాల్పడుతున్న భూ అక్రమ దారులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ , వారు చేస్తున్న అక్రమాలు బయటకు రాకుండా తాసిల్దార్ కార్యాలయంలో పత్రాలు మార్పిడి చేస్తూ వారి వద్ద నుండి లాభం పొందుతున్న వీఆర్వో త్రినాథ్ పై సమగ్ర విచారణ జరపాలని గాజువాక తాసిల్దార్ ఎం లోకేశ్వరం కి వినతిపత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. స్పందించిన గాజువాక తాసిల్దార్ విఆర్ఓ పై దర్యాప్తు చేస్తామని హామీ ఇచ్చినట్లు కాకుల శివ కుమార్ తెలియజేశారు.

## పాలిసెట్ -2021 ప్రేవేశ పరీక్షకు
## అన్‌లైన్ లో దరఖాస్తుకు గడువు ఈ నెల 13

భీమునిపట్నం : పదవతరగతి పరీక్షలలో ఉత్తీర్ణులై న మరియు 2021 సంవత్సర పదవ తరగతి పరీక్ష కు అర్హత పొందిన విద్యార్థిని విద్యార్థులకు 2021-22 విద్యా సంవత్సరం లో పాలిటెక్నిక్ కళాశాల లో ప్రేవేశం పొందుటకు పాలిసెట్ -2021 ప్రేవేశ పరీక్షకు అన్ లైన్ లో దరఖాస్తు చేసుకొని గడువు ఈ నెల పదమూడు లోపు ఫీ కట్టాలని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ పి వి శ్రీనివాసరావు తెలిపారు. అలాగే పాలిసెట్ - 2020 ప్రేవేశ పరీక్ష సెప్టెంబర్ ఒకటి బుదవారం నిర్వహిస్తారని వెల్లడించారు.విద్యార్థిని విద్యార్థుల సౌకర్యార్థం స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ భీమిలి లో హెల్ప్ లైన్ కేంద్రం అందు బాటులో ఉందని ఆసక్తి గల అభ్యర్థులు %జూశీశ్రీ౨ ఎమ్ఘజూ.అఅ౩.అఅ% వెబ్ సైట్ లో లేదా స్థానిక హెల్ప్ లైన్ కేంద్రం లో తమ పదవతరగతి హల్ టికెట్ నంబర్ పుట్టిన తేదీ మొబైల్ నంబర్ మరియు ఇతర వివరాలని పొందు పరుస్తూ నాలుగు వంద లు రుసుము చెల్లించి హల్ టికెట్ పొందవచ్చు అని అన్నారు.ఈ సంవత్సరం. పాలీసెట్ - 2021 ప్రేవేశ పరీక్షలో స్వల్ప మార్పులు చేశారని చెప్పారు.ఇందులో భాగంగా గణితంలో 50,ఫిజిక్స్ లో 40,కెమిస్ట్రీ లో 30 చొప్పున 120 మార్కుల ప్రశ్నలు ఉంటాయని అన్నారు.విద్యార్థిని విద్యార్థులు ఈ మార్పులు గమనించి ప్రవేశ పరీక్షకు సన్నద్ధం కావాలన్నారు. ఇతర వివరాలకు 9440106064, 9666188377 ఫోన్ నంబర్ లను సంప్రదించాలన్నారు.


## కేంద్ర మంత్రి పర్యటనకు ఏర్పాట్లు



ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న దృశ్యం

గొలుగొండ : కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ పర్యటన సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకుల గాంధీ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు స్మారక మందిరం వద్ద ఏర్పాట్లను పర్యవేక్షించారు. గొలుగొండ తహశీల్దార్ వెంకటేశ్వరరావు, పాయకరావుపేట తహశీల్దార్ అంబేద్కర్, గొలుగొండ ఎంపిడిఒ డేవిడ్‌రాజు, ఈవోపిఆర్‌డి రఘు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పనులు పర్యవేక్షించారు. అదే విధంగా సర్పంచ్ లోచల సుజాత, వైసిపి నాయకులు భాస్కర్ నాయుడు వివిధ పనులు పర్యవేక్షణ చేపట్టారు.

## సర్పంచ్‌ల శిక్షణకు
## కొయ్యూరు మండల సర్పంచ్‌లు హాజరు



కొయ్యూరు : నర్సీపట్నం మండలం ధర్మసాగరం స్టార్‌హోమ్స్‌లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు ఈ నెల 5,6,7, తారీఖుల్లో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణలో కొయ్యూరు, చింతపల్లి, జి కె వీధి మండలాలకు శిక్షణ ఇచ్చారు. అనంతరం సర్పంచ్‌లకు శిక్షణ దృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంపై కొయ్యూరు మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు ముసిలి నాయుడు మాట్లాడుతూ ఈ శిక్షణ వల్ల గ్రామ పంచాయతీ పరిపాలనపై చాలా విలువైన అంశాలు నేర్చుకున్నామన్నారు. దీని కారణంగా గ్రామాల్లో పరిపాలన ఎంతో సులభతరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు మండలంలోని 33 పంచాయతీల నూతన సర్పంచ్‌లు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# 'నేతన్న నేస్తం'తో ఆగిన ఆత్మహత్యలు

చేసుకుంటామని బ్రిటిష్ వారికి మహాత్మాగాంధీ ఎలుగెత్తి చాటారని గుర్తుచేశారు. చేనేత అనే పదం వింటే నాకు గుర్తొచ్చేది చట్రంతో వస్త్రం నేయటమేనని, నాకు మరచిపోలేని మంచి జ్ఞాపకమని సజ్జల తెలిపారు. గ్రామీణ స్థాయిలో అభివృద్ధిని చాటుతాం, గ్రామ స్వరాజ్యం దిశగా అడుగు వేస్తామని పేర్కొన్నారు. అభివృద్ధి అంటే పెద్ద పెద్ద భవనాల నిర్మాణాలు కాదు, గ్రామీణ స్థాయిలోనూ సకల సౌకర్యాలు కల్పించడమన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వచనమని వివరించారు. ఖాదీ, చేనేత, పొందూరు వస్త్ర పరిశ్రమల ద్వారా తయారైన వస్త్రాలను నవతరానికి చేరువ చేస్తామని వెల్లడించారు. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి వెబ్ పోర్టల్‌ల ద్వారా విక్రయాలు, మార్కెటింగ్ పెంచుతామని వివరించారు. నైపుణ్యం ఉన్న చేనేతల ద్వారా భావితరాలకు శిక్షణ ఇస్తామని మంత్రి గౌతమ్‌రెడ్డి చెప్పారు. గ్రామీణ స్థాయిలో సౌకర్యాలు కల్పించడమే అభివృద్ధి అని పేర్కొన్నారు. చేనేత వస్త్రాలకు బ్రాండ్ క్రియేట్ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆప్కో చైర్మన్ చల్లపల్లి మోహన్ రావు, చేనేత జౌళి శాఖ కార్యదర్శి శశిభూషణ్, చేనేత జౌళి డైరెక్టర్ అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

కాషాయమే రాజకీయ అజెండాగా బీజేపీ పనిచేస్తోంది : సజ్జల

"కాషాయమే రాజకీయ అజెండాగా బీజేపీ పనిచేస్తోంది. బీజేపీ, టీడీపీ, జనసేన కలిసి పనిచేస్తున్నట్లు స్పష్టంగా అర్థమవుతోంది. బీజేపీ పాలిత రాష్ట్రాలు ఏమైనా నోట్లు ముద్రించుకుంటున్నాయా?. కేంద్రం చేసిన అప్పులు ఎంతో కూడా లెక్కలు బయటకు తీయాలి. బొల్లినేని ఏ పార్టీకి చెందినవాళ్లు. మేం ఎప్పుడూ కేంద్రాన్ని నిందించలేదు. పోలవరం నిధులు వేగంగా తీసుకొచ్చి.. క్రెడిట్ మీ ఖాతాల్లో వేసుకోండి మాకు అభ్యంతరం లేదు"

# కోవిడ్ నిబంధనలు విధిగా అమలు చేయండి

సాయంత్రం 5.30 నుంచి ఉదయం 6.00 గంటల వరకు కర్ఫ్యూ అమలు చేయాలని ఆదేశించారు. సాధారణ రోజుల్లో పర్యాటకుల రాకను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. పార్కుల్లో, థియేటర్లలో, షాపింగ్ కాంప్లెక్స్‌ల్లో, మ్యూజియంల్లో, బజార్లలో తప్పకుండా కోవిడ్ నిబంధనలు అమలు చేయాలని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, జరిమానాలు విధించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన నిబంధనలు ఈ నెల 31వ తేదీ వరకు అమల్లో ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు.

# జీవో 198 రద్దు చేయాలంటూ కౌన్సిల్ లో ప్రతిపక్షాల నిరసన



పన్ను పెంపునకే ఆమోదం లభించింది. జీవీఎంసీ సమావేశ మంది రంలో శనివారం నిర్వహించిన సమావేశంలో తొలుత ఇటీ వల మృతి చెందిన మాజీ కార్పొరేటర్లు వి.వి. రామారావు. నమ్మి పైడిరాజు సేవల్ని కొనియాడుతూ వారి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటిం చారు. అనంతరం ఆస్తి పన్ను పెంపునకు సంబంధించి రెవె న్యూ విభాగ అదనపు కమిషనర్ నల్లనయ్య పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా పన్ను పెంపు అంశాన్ని విడమర్చి చెప్పారు. నగర పరిధిలోని పలు ప్రాంతాల్లో గతంలో ఉన్న పన్ను విలువ.. పెరగనున్న పన్ను విలువకు మధ్య తేడా కూడా వివరించారు. కరోనా సమయంలో 2007లో గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేస్తే 2010లో అది అమలులోకి రాగా ఈ సారి మాత్రం అతి తక్కువ సమయంలోనే అభ్యంతరాలేవీ పరిశీలించకుండానే అనుకున్నది చేసేస్తున్నారని ప్రతిపక్ష సభ్యులు ఆందోళన నిర్వహించారు. జన సేన..సీపీఐ.. సీపీఎంతో పాటు తెలుగుదేశం పార్టీ సభ్యులు ఆస్తి పన్ను పెంపుపై నిరసన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు మాట్లాడుతూ ప్రతిపక్షం తరపున తమ గళం వినిపించామని.. కేవలం 15వ ఆర్థిక సంఘం నిధుల కోసమే చూస్తున్నారని.. కరోనా పరిస్థితుల్ని మాత్రం దృష్టిలో పెట్టుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న పన్ను పెంపునే తాము కూడా అమలు చేయనున్నామని అధికారులు చెప్పగా సభ్యులు ఖండించారు. కనీసం ఏడాది పాటు అన్నీ పరిశీలించాకే పన్ను పెంపు విషయం ఆలోచించాలని ప్రతిపక్షాలు సూచించాయి.





## ట్రైకార్ చైర్మన్ బుల్లిబాబును కలిసిన మాజీ సర్పంచ్ సూరిబాబు

కొయ్యూరు : కొయ్యూరు మండలం ములపేట గ్రామస్థులు ట్రైకార్ చైర్మన్ బుల్లి బాబును మర్యాదపూర్వకంగా పాడేరు వైసిపి క్యాంప్ కార్యాలయంలో కలిశారు. మాజీ సర్పంచ్ నీలపు సూరిబాబు, ఎంపీటీసీ అభ్యర్థి బిడిజన అప్పారావుతో కలిసి వెళ్లారు. పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకుకెళ్లారు. గిరిజన ప్రాంత అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. పార్టీలో కష్టపడి పని చేసినందుకు తనకు మంచి బాధ్యతలను జగనన్న ఇచ్చారని తెలియజేశారు. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మూలపేట యువత పాల్గొన్నారు.



## శిక్షణా తరగతులు అనంతరము అధికారిణి నుండి సర్టిఫికెట్ అందుకున్న సర్పంచ్ దేవి



పరవాడ : సామర్లకోటలో జరిగిన సర్పంచ్ ల శిక్షణా తరగతుల్లో పరవాడ మండలము తాణాం గ్రామ సర్పంచ్ కన్నూరుదేవి శిక్షణ తీసుకున్నారు. అనంతరము అధికారిణి నుండి సర్టిఫికెట్ ను సర్పంచ్ కన్నూరుదేవి అందుకున్నారు.

## ఏపిసెట్ నోటిఫికేషన్ విడుదల

### మెంబర్ సెక్రటరీ కె.శ్రీనివాసరావు



ఆంధ్రాయూనివర్శిటీ : రాష్ట్ర స్థాయి అర్హత పరీక్ష (ఏపిసెట్) 2021 ప్రవేశ పరీక్ష నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఏపిసెట్ మెంబర్ సెక్రటరీ ఆచార్య కె.శ్రీనివాస రావు తెలిపారు. ఈ నెల 11వ తేదీ నుంచి ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు.

జనరల్ విభాగంలో రూ 1200, బీసీ విభాగంలో రూ 1000, ఎస్సీ,ఎస్టీ, పిడబ్ల్యూడి విభా గాల వారు రూ 700 రిజిస్ట్రేషన్ రుసుముగా చెల్లించా లని సూచించారు. పూర్తి సమాచారం కోసం ఆంధ్రవిశ్వ విద్యాలయం వెబ్‌సైట్, ఏపిసెట్ వెబ్‌సైట్‌లను సందర్శించాలని సూచించారు. అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను సెప్టెంబరు 13వ తేదీ వరకు స్వీకరిస్తామన్నారు. ఏపిసెట్ ప్రవేశ పరీక్షలను అక్టోబరు 31వ తేదీన 30 సబ్జెక్టుల్లో నిర్వహిస్తారు.

# సంఘటితంతోనే సమస్యల పరిష్కారం

### వైసీపీ మండలం కన్వీనర్ పైలా రమేష్ పద్మశాలీలకు పిలుపు




విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : సభ్యులంతా సంఘటితంగా ఉంటే ఏ సమస్యనైనా పరిష్కరించుకునేందుకు వీలవుతుందని ప్రముఖ వైద్యులు డాక్టర్ పాండు రంగారావు పేర్కొన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా మా కోటవురట్ల మండలం కె. వెంకటాపురంలో పద్మశాలి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం పాలకవర్గ సభ్యుడు పచ్చారి దేవుళ్లు మాట్లాడుతూ విద్య, వైద్యంనకు ప్రాధాన్యత ఇచ్చి ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరక్టర్ జాగు సూర్య చంద్రరావు మాట్లాడుతూ నేత కార్మికుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని దానిని అందరూ అందిపుచ్చుకోవాలని కోరారు. మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ పైల రమేష్ మాట్లాడుతూ నేత కార్మికులంతా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మారాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇందిరాదేవి మాజీ సర్పంచ్ కె. శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు బి.ఏసుబాబు, పి. నానాజీ, పి. శివాజీ, బి.అచ్చారావు, పి.శ్రీనివాస రావు, పి.లక్ష్మిరాం తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ఎస్‌సిసిడబ్ల్యూ మండల అధ్యక్షుడు

## సురేష్ రాజ్ జన్మదిన వేడుకలు



సబ్బవరం: మండలంలోని ఆరిపాక గ్రామ పంచాయతీ లోని శనివారం స్థానిక వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో ఎస్‌సిసిడబ్ల్యూ మండల అధ్యక్షుడు పాలిశెట్టి సురేష్ రాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిధిగా పెందుర్తి ఎమ్మెల్యే అధీప్‌రాజ్ పాల్గొని పుష్పగుచ్ఛం ఇచ్చి సాలువాతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా కేకును కట్ చేసి తినిపించారు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్థానిక నాయకులు కేకుని తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధీప్‌రాజ్ మాట్లాడుతూ జన్మదిన వేడుకలకు హంగులు ఆర్భాటాలకు డబ్బులు ఖర్చు పెట్టకుండా ఉచిత వైద్యశిబిరం నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎస్‌సిసిడబ్ల్యూ అధ్యక్షుడు సురేష్ రాజ్ ను అభినందించారు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షుడు కొటాన రాము, వనం అచ్చిం నాయుడు, తుంపాల అప్పారావు, కొటాన వెంకట రమణ, మల్ల కోటీశ్వరరావు, శరగడం రాము, బి.మహాలక్ష్మి నాయుడు, శరగడం అప్పలనాయుడు, పి.రాజు తదితరులు పాల్గొన్నారు.

# గజపతినగరం లో

## ముత్యమాంబ అమ్మవారి ఆలయం, ఆంజనేయ స్వామి ఆలయాల్లో చోరీ

- సుమారు 15 వేలు నగదు అపహరణ - ఎస్ఐ విభూషణ రావు ముమ్మర దర్యాప్తు
- క్లూస్ టీమ్ ద్వారా ఆధారాల సేకరణ -సీసీ కెమెరా ఏర్పాటుచేసిన ఆగని దొంగతనాలు
- ఆలయాల్లో వరుస చోరీల పై గ్రామస్తుల ఆందోళన





గజపతినగరం అభయాంజనేయ స్వామి వారి ఆలయం - గజపతినగరం ముత్యాలమ్మ ఆలయం వద్ద గుమిగూడిన జనం

చోడవరం : మండలంలోని గజపతినగరం గ్రామ ప్రజల ఆరాధ్య దైవం శ్రీ ముత్యాలమ్మ వారి ఆలయంలోని, స్థానికంగా ఉన్న అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయాల్లో శుక్రవారం రాత్రి వరుస చోరీలు జరిగాయి. దుండగులు ముత్య మాంబ అమ్మవారి ఆలయం గేటు తాళాలు పెకిలించి, అమ్మవారి ప్రధాన హుండీ చోరీకి యత్నిం చారు. అయితే ఆ హుండీ కి లోపల, బయట లాకింగ్ సిస్టం ఏర్పాటు చేయడంతో బయట ఉన్న తాళం కప్ప పెకలించిన, లోపల లాక్ రాకపోవడంతో విఫలమైన దుండగులు అమ్మవారి రెండవ హుండీ తాళం కప్ప పగలగొట్టి సుమారు పది వేల రూపాయల నగదును అపహరించారు. అలాగే ఇటీవలే అమ్మవారి ఆలయంలో అమర్చిన సీసీ కెమెరాల డిస్కు ఎత్తుకెళ్లి పోయారు. అనంతరం అక్కడ స్థానికంగా ఉన్న అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయం గేటు తాళం కప్ప పగలగొట్టి అక్కడ ఉన్న హుండీ చోరీ చేశారు. అలాగే ఆలయంలో ఏర్పాటు చేసిన రెండవ హుండీ తో సహా తీసుకొనిపోయి సమీపంలో ఉన్న గడ్డి మడిలో నగదును అపహరించి హుండీ ని పడవేసి పరారయ్యారు. ఆంజనేయస్వామి గుడి సమీపం లో ఉన్న ఇంటి పెంపుడు కుక్క కు అరవకుండా మత్తు మందు ఇచ్చినట్లుగా తెలుస్తోంది. గ్రామ సర్పంచ్ మల్ల శ్రీనివాసరావు అందించిన సమాచారం మేరకు ఎస్ ఐ అట్టాడ వి భూషణ రావు ఘటనా స్థలానికి చేరుకొని,క్లూస్ టీమ్ లో రప్పించి ఆధారాలను సేకరించి ముమ్మర దర్యాప్తు చేపడుతున్నారు. ఆలయాల్లో తరచూ చోరీలు జరుగుతుండడం పట్ల గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇవే ఆలయాల్లో గతంలోనూ చోరీలు జరుగుతుండడంతో పోలీసు వారి సూచన మేరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. అయినప్పటికీ చోరీలు ఆగడం లేదు. ఇటీవల 15 రోజుల క్రితం గ్రామంలో గల శ్రీ కృష్ణ మందిరం లోనూ చోరీ జరగా, రెండు వారాల వ్యవధిలో నే భక్తులు ఎంతో విశ్వాసంతో కొలుస్తున్న టువంటి ముత్యమాంబ అమ్మవారి ఆలయం లోనూ, ఆంజనేయ స్వామి వారి ఆలయంలోనూ చోరీ జరగడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు బొమ్మలు దర్యాప్తు చేపట్టి దొంగలను పట్టుకోవాలని, అలాగే భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా చూడాలని ఆంజనేయస్వామి ఆలయ కమిటీ నిర్వాహకులు కాళ్ల శంకర్రావు, దొడ్డి సాయి సూరి అప్పారావు, కొణతాల మహేశ్వరరావు, వార్డు నెంబర్ ఆడారి సోమేశ్వర రావు తదితరులు కోరుతున్నారు.

# పరిశుభ్రతే ప్రజా ఆరోగ్యం

### సర్పంచ్ కూండ్రపు వి.కె.వెంకునాయుడు




అచ్యుతాపురం : పరిసరాల పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రజా ఆరోగ్యం సాధ్యమని సర్పంచ్ కూండ్రపు విమలకుమారి వెంకునాయుడు అన్నారు. స్వచ్ఛత పక్షోత్సవాలు కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో చెత్తా, చెదారం తొలగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలు కూడ తమ చుట్టు పక్కల పరిసరాల పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని కోరారు . ఈ కార్యక్రమంలో పిహెచ్ సి వైద్యాధికారిణి అలేఖ్య, ప్రశాంతి పాలిటెక్నిక్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్ర మేడపాటి విఎంఆర్‌డీఏ కమిషనర్ కె.వెంకటరమణ రెడ్డి ని కలిసి వినతి పత్రం సమర్పణ



విశాఖపట్నం : భారతీయ జనతా పార్టీ విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి విఎంఆర్‌డీఏ కమిషనర్ కె.వెంకటరమణ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రవీంద్ర మాట్లాడుతూ విఎంఆర్‌డీఏ - 2041 కు సంబంధించి తెలుగులో ప్రచురించిన డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ పై అభ్యంతరాలు తెలిపేందుకు ప్రజలకు ఇచ్చిన సమయం శనివారంతో ముగియనుందని, ఈ కొద్ది రోజుల సమయం మాస్టర్ ప్లాన్ ను ప్రజలు అర్థం చేసుకొని అభ్యంతరాలను తెలుపడానికి సరిపోదని, డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ ను తెలుగులో ప్రచురించిన నాటి నుండి 30 రోజుల పాటు ప్రజలకు అభ్యంతరాలు తెలిపేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఎందుకంటే ఈ డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ మూడు జిల్లాలను కలుపుకుంటూ ఏర్పాటు చేయబడిందని, సుమారు 70 లక్షల మంది ప్రజలు ఈ డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ వలన ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ప్రభావం చెందే అవకాశం ఉందని రవీంద్ర అన్నారు. మాస్టర్ ప్లాన్ యొక్క భౌగోళిక రూపురేఖలను రంగులతో విభజించే మ్యాప్ ప్రజలకు అర్థమయ్యే విధంగా లేదని, అందువలన ఈ మాస్టర్ ప్లాన్ వలన ప్రభావితమయ్యే సర్వే నంబర్లను ప్రజల ముందుకు తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. విశాఖ కార్పొరేషన్ ఏర్పడి ఇప్పటి వరకు మాస్టర్ ప్లాన్ లో అనేక మార్పులు చేసారని, ఇదివరకు అమలులో ఉన్న 2020 మాస్టర్ ప్లాన్ కు కొనసాగింపుగా 2041 మాస్టర్ ప్లాన్ ఉండాలి కానీ ఆ మాస్టర్ ప్లాన్ ను పక్కన పెట్టి కొత్త మాస్టర్ ప్లాన్ ను ప్రవేశపెట్టి ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలు లాంటి పథకాల కోసం అనేక కోట్లు వెచ్చించి వార్తా పత్రికలలో మొదటి పేజీలో ప్రచురించడం నిత్యం మనం చూస్తున్నామని, అలాంటిది లక్షలాది మంది ప్రజలు ప్రభావితం అయ్యే ఈ మాస్టర్ ప్లాన్ ను ప్రభుత్వం తెలుగు లో ప్రచురితమైన మాస్టర్ ప్లాన్ ను హోర్డింగ్ ల ద్వారా, కర పత్రాల ద్వారా, వార్తాపత్రికలలో మరియు ప్రచార మాధ్యమాలలో ప్రచారం చేసి డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని భారతీయ జనతా పార్టీ విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి కోరారు.

ఈ కార్యక్రమంలో....

బీజేపీ అనకాపల్లి పార్లమెంట్ జిల్లా ఇంఛార్జి ఎస్‌విఎస్ ప్రకాష్ రెడ్డి, విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ విఎస్ఎన్.కొప్పిశెట్టి, జిల్లా ఉపాధ్యక్షులు కె.సుబ్రహ్మణ్యం, బీజేపీ సీనియర్ లీడర్ ఎన్.దుర్గరాజు, రాంపిళ్ళ సాయికృష్ణ పాల్గొన్నారు.

### సింహాద్రినాథుణ్ణి దర్శించుకున్న

## ఎఫ్ఐసిసి ఐఎఫ్ఎల్ఓ బృందం




సింహాచలం : ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) మహిళా విభాగం ఎఫ్ఎల్ఓ ఛైర్ పర్సన్ ఉమ చిరుగుపాటి సహా 27 మంది సభ్యుల బృందం శనివారం దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ అధికారులు వారందరికీ ఆహ్వానం పలికి వేద ఆశీర్వాదం అందించారు. దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి, క్షేత్ర మహత్యాన్ని వారికి వివరించారు.

కళ్యాణ మండపంలో భక్తి పాటలు పాడారు మహిళా యువ పారిశ్రామికవేత్తలు వీరంతా విశాఖ పర్యటనలో....

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ తో ఉన్నారు.

# సముద్ర కెరటాలకి యువకుడు బలి



భీమునిపట్నం : విజయనగరం జిల్లా కురపాం కు చెందిన సారిక దేవి ప్రసాద్ అనే యువకుడు ఈ నెల 5వ తారీఖున భీమిలి సముద్రంలో కెరటాల తాకిడికి కొట్టుకుపోయాడు. వారి కుటుంబ సభ్యుల కంప్లైంట్ మేరకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. శనివారం ఉదయం భీమిలి ఉప్పుటేరు దగ్గరకు మృతదేహం కొట్టుకొని వచ్చింది. భీమిలి ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించామని భీమిలి సబ్ ఇన్స్పెక్టర్ రాంబాబు తెలియజేశారు.

### పీపుల్ పవర్ ఆధ్వర్యంలో

## నేడు రక్తదాన శిబిరం

భీమునిపట్నం : పీపుల్ పవర్ ఆధ్వర్యంలో ఈ రోజు అనగా ఆదివారం స్థానిక గంటస్తంభం వేదిక వద్ద ప్రస్తుతం భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అసోసియేషన్ సభ్యులు తెలియ జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానికంగా ఉన్న యువత ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. రానున్న కాలంలో రక్తం కొరత చాలా ఎక్కువగా ఉంటుందని దాన్ని అధిగమించాలంటే ఈ కష్టకాలంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి మరొకరి ప్రాణాలు కాపాడలని మరిన్ని వివరాలకు ఈ నెంబర్ 9492181324 సంప్రదించాలని కోరారు.

**APSET-2021**
**ANDHRA PRADESH STATE ELIGIBILITY TEST-2021**
**(On behalf of Government of Andhra Pradesh)**
**ANDHRA UNIVERSITY, VISAKHAPATNAM**

**NOTIFICATION**

Andhra Pradesh State Eligibility Test (APSET-2021) for the year 2021 will be conducted on **31st October 2021,** in accordance with G.O.Ms.No.47, Higher Education (CE) Department and Reaccreditation of UGC, New Delhi for recruitment and promotions of Lecturers/Assistant Professors in Universities and Degree Colleges as per the U.G.C. Regulations for the year 2021. Eligible Candidates who wish to apply for APSET-2021 may submit their application through online mode. The Registration fee of Rs.1,200/-(for General and EWS Categories) Rs.1000/- (for B.C.category) and Rs.700/- (for SC/ST/PWD/Transgender categories) may be paid through payment gateway (Credit card/Debit card/Net banking). The detailed information regarding the eligibility, syllabus, test centres, related instructions, fees for late submissions and procedures for online submission of application are available on the websites: www.andhrauniversity.edu.in; www.apset.net.in

**IMPORTANT DATES FOR ONLINE SUBMISSION**

Date of Commencement of Submission of online applications : 11-08-2021
Last date for Submission of online application without late fee : 13-09-2021

Visakhapatnam, Date: 04-08-2021 Sd/- Member Secretary, APSET

# విజయభాను సంపాదకీయం

## అటు ఆర్థిక సంక్షోభం, మరో వైపు కరోనా విపత్తు

అటు ఆర్థిక సంక్షోభం, మరోవైపున కరోనా విపత్తు మూలంగా దేశంలో ఉపాధి అవకాశాలు క్షీణిస్తున్నా ఢిల్లీ గద్దెనెక్కిన పెద్దలు ఉద్యోగ కల్పనపై ఊదర గొడుతూనే వున్నారు. కాని, వారివి ఒట్టి మాటలేనని సాక్షాత్తూ కేంద్ర ప్రభుత్వ గణాంక శాఖ విడుదల చేసిన నియమిత కాల శ్రామిక శక్తి సర్వే (పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే- పిఎల్ఎఫ్ఎస్) తేల్చి చెప్పింది. 2017 ఏప్రిల్ నుండి ప్రతి మూడు నెలలకోసారి పిఎల్ఎఫ్ఎస్ నిర్వహించి నివేదిక విడుదల చేస్తున్నారు. కరోనా మొదటి దశలో ముఖ్యంగా 2020 మార్చి 28 నుండి అమలు చేసిన 68 రోజుల లాక్‌డౌన్ సమయంలో నిరుద్యోగ భూతం ఎంతలా దేశాన్ని ఆవరించిందో నివేదిక తేటతెల్లం చేసింది. 2019 ఏప్రిల్ జూన్ మధ్య 8.9 శాతంగా ఉన్న పట్టణ ప్రాంత నిరుద్యోగిత 2020 అదే కాలంలో 20.9 శాతానికి పెరిగింది. అంటే రెట్టింపయింది. ఇటీవల విడుదల చేసిన నివేదిక వెల్లడించిన గ్రామీణ ఉపాధి వివరాలు పరిశీలిస్తే పరిస్థితి తీవ్రత మరింత స్పష్టమవుతుంది. పైన పేర్కొన్న మూడు నెలల కాలంలో ఒక కోటి 10 లక్షల మంది పట్టణవాసులు ఉపాధి కోల్పోగా గ్రామీణ ప్రాంతాల్లో ఒక కోటి 14 లక్షల మంది కొత్తగా ఉపాధి పొందారు. వ్యవసాయ రంగంలో ఉపాధి లభించిన రోజుల సంఖ్య పెరిగినట్టు కనిపించినా పని గంటలు తగ్గిపోవడం, సగటు వేతనం దిగజారడం గురించి కూడా నివేదిక పేర్కొంది. మొత్తంగా చూస్తే శ్రామిక మార్కెట్ అన్ని వైపుల నుండి తీవ్ర ఒత్తిడికి గురయ్యిందన్నది వాస్తవం.

ఇదిలా వుండగా, 2019 జులై నుండి 2020 జూన్ వరకు ఏడాది వివరాలు చూస్తే దేశవ్యాపిత నిరుద్యోగిత రేటు 5.8 శాతం నుండి 4.8 శాతానికి తగ్గినట్టు పేర్కొనడం విస్తుగొలుపుతుంది. అయితే, కీలకమైన లాక్‌డౌన్ సమయంలో ఉపాధి ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ఎంతలా క్షీణించిందో చివరి త్రైమాసిక వివరాలు తేటతెల్లం చేశాయి. అధిక ఆదాయ అవకాశాలున్న పట్టణ ఉపాధి పోయి, తక్కువ ప్రతిఫలం దక్కే గ్రామీణ ఉపాధి కొద్దిగా ఎక్కువ లభించినా ప్రయోజనం ఉండదు. ఉదాహరణకు దేశ వ్యవసాయ రంగంలో శ్రామికుని తలసరి ఉత్పత్తి విలువ 2018-19లో రూ.1.18 లక్షలు కాగా అది 2019-20లో రూ.1.02 లక్షలకు పడిపోయింది. గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో వేతనాలు కూడా ఈ కాలంలో ఘోరంగా తగ్గిపోయిన విషయం అందరికీ తెలిసిందే! ప్రజల ఆదాయాలు తీవ్రంగా తగ్గిపోయిన నేపథ్యంలో మాంద్యం నెలకొనడం, పర్యవసానంగా శ్రామికులకు మరింతగా ఉపాధి తగ్గిపోవడం జరుగుతోంది. కనుక ఉపాధి అవకాశాలను పెంచడం నేటి ప్రథమ కర్తవ్యం. అయితే, మాంద్యం వల్ల పారిశ్రామికోత్పత్తుల నిల్వలు పేరుకుపోయాయి. అవి ఉండగా పరిశ్రమాధిపతులు కొత్తగా ఉత్పత్తి చేపట్టరు. ఈ విష వలయం నుండి బయట పడడానికి ప్రజల కొనుగోలు శక్తి పెంచడం తక్షణ మార్గం. అందుకు తగిన విధంగా సహాయ ప్యాకేజిని ప్రభుత్వం ఇవ్వాలి. కాని కేంద్ర ప్రభుత్వం ఆ దిశగా ఏమీ చెయ్యకుండా (ఆత్మ నిర్భర్) ప్యాకేజి పేరిట దేశ విదేశీ కార్పొరేట్లకు దోచిపెట్టడం దారుణం. ప్రజా జీవనం, ఉత్పత్తి కార్యకలాపాలు సాగడానికి శ్రామికులు ఎటు కావాలంటే అటు క్షేమంగా వెళ్లి తిరిగి వచ్చేందుకు అవకాశం ఉండాలి. అలాంటి పరిస్థితి ఏర్పడాలంటే అందరికీ వ్యాక్సినేషన్ జరగాలి. తద్వారా కరోనా మహమ్మారిని కట్టడి చేయడమూ సాధ్యమవుతుంది. కాని, కేంద్ర ప్రభుత్వం టీకా సరఫరాలో ఘోరంగా విఫలమైంది. ఇప్పటికైనా దేశీయ టీకా ఉత్పత్తి సామర్ధ్య పెంపుదలకు చర్యలు చేపట్టి ఈలోగా అవసరమైన మేరకు విదేశాలనుండి దిగుమతి చేసుకోవాలి. వయోజనులందరికీ సార్వత్రిక ఉచిత టీకా అందజేయాలి.

నిరుద్యోగ భూతం ఇంతలా వెంటాడుతున్న పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ యువతీ యువకులను తీవ్ర నిరాశకు గురి చేసింది. ముఖ్యంగా పెద్ద సంఖ్యలో రిక్రూట్‌మెంట్ జరిపే డిఎస్‌సి, గ్రూప్స్, పోలీసు ఉద్యోగాల ఊసెత్తకపోవడంతో ఆగ్రహం పెల్లుబికి ఆందోళనలకు పూనుకుంటున్నారు. యువ శక్తికి తగిన పని కల్పించడం ద్వారానే రాష్ట్రాభివృద్ధి సాధ్యపడుతుందన్న వాస్తవాన్ని ఏలినవారు గ్రహించడం ఎంతో అవసరం. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా విజ్ఞతతో వ్యవహరించి సవరించిన జాబ్ క్యాలెండర్ వెంటనే ప్రకటించాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కల్పనపై శ్రద్ధ వహించాలి.

---

రోడ్డు ప్రమాదంలో గాయపడిన బీజేపీ నేత భాస్కర్ రావు, అతడి భార్య బేబీలను పరామర్శించిన

## ఎమ్మెల్యే కె. భాగ్యలక్ష్మి, ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ తమర్బ నర్సింగరావు

- ఆస్పత్రిలో చికిత్సలు పొందుతున్న గిరిజనులతో మాటమంతి
- అందుతున్న వైద్య సేవలపై ఆరా



పాడేరు : వైద్య చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు కల్పించాలని పాడేరు ఎమ్మెల్యే కె. భాగ్యలక్ష్మి అన్నారు.శనివారం సాయంత్రం ఆమె పాడేరు జిల్లా స్థాయి ఆస్పత్రిని సందర్శించారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో వైద్య చికిత్స పొందుతున్న బిజెపి నాయకుడు లకే భాస్కరరావు, అతడి భార్య బేబీలను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అత్యవసరం అయితే విశాఖపట్నం కేజీహెచ్ కు తరలించాలని అక్కడ వైద్యులతో తాను మాట్లాడు తున్నారు. వారికి కొంత ఆర్థిక సహాయం అందజేశారు అనంతరం జిల్లా ఆస్పత్రి క్యాజువాలిటీ,జనరల్ వార్డులోకి వెళ్లి వైద్య చికిత్స పొందుతున్న గిరిజనులతో మాట్లాడారు రోగం నయం అయ్యే అంతవరకు ఆసుపత్రిలో ఉండి పూర్తిస్థాయి వైద్య చికిత్స పొందే వారికి సూచించారు. ఆస్పత్రిలో పారిశుధ్య సమస్య తలెత్తకుండా చూడాలని రోగులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఆమె వెంట ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ నర్సింగరావు, వైఎస్సార్ సీపీ చింతపల్లి మండల అధ్యక్షుడు మోరీ రవి ఉన్నారు.

---

## 'ఉద్యాన్ ఉత్సవ్' నర్సరీ మేళా

### సన్ గ్రీన్ సంస్థ సీఈఓ కె.శృతి



విశాఖపట్నం : విశాఖ ప్రజలకు అన్నిరకాల సేంద్రియ ఉత్పతులు ఒకే చోట దొరికేలా ఉద్యాన్ ఉత్సవ్ పేరిట నర్సరీ మేళా నిర్వహిస్తున్నట్లు సన్ గ్రీన్ సంస్థ సీఈఓ కే శృతి తెలిపారు. శుక్రవారం విశాఖలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ అన్ని రకాల మొక్క లు సేంద్రియ ఉత్పత్తులు ప్రజలకు అందించాలనే తలంపుతో ఈ నెల 13 నుంచి 15 వరకు ఉద్యాన ఉత్సవ్ పేరిట సాగర్ నగర్ లో నర్సరీ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నూతనంగా వ్యాపారం చేసుకునే లా సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టామన్నారు. మంచి లాభాల ను ఆర్జించే అవకాశాలు సేంద్రీయ ఉత్పత్తులతో మెండుగా ఉన్నాయన్నారు. విశాఖ ప్రజల అభిరుచికి తగ్గ విధంగా అన్ని రకాల సేంద్రీ య మొక్కలను ఒకే వేదికపై ఉంచేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. సేంద్రియ ఎరువులతో పండిన టమోటో, ఉల్లి, బెండ తదితరాల అమ్మకం కూడా నిర్వహిస్తామన్నారు. స్టాల్ పెట్టాలనుకునే ఔత్సాహికులు 7799282266 నెంబర్ లో సంప్రదించాలని కోరారు. ఈ అవకాశాన్ని విశాఖ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కోవిద్ తో కుదేలైన వ్యాపారస్తులకు తమ నర్సరీ మేళా సరి కొత్త ఉత్సాహాన్నిస్తుందన్నారు. శ్రావణ మాసం సందర్భంగా సూర్య ఉత్సవ్ కమిటీ పేరుతో ఈ నెల 13న పుష్పయాగం,14న శాకాంబరీ అలంకారం, 15న కుంకుమ పూజ నిర్వహిస్తామని శృతి తెలిపారు.

ఈ సమావేశంలో సంస్థ ప్రతినిధులు టీ.సురేష్ కుమార్, జీ. విజయ్ కుమార్, ఐ.రాజశేఖర్, కే.మోహన్ లు పాల్గొన్నారు.

---

## 32వవార్డులో తల్లిపాల వారోత్సవాలు



విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం జీవీఎంసీ 32 వ వార్డ్ నేరెళ్ళకోనేరు లోని అంగన్వాడీ భవనంలో శుక్రవారం ఏర్పాటు చేశారు.వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు పాల్గొని తల్లిపాల విశిష్టతను వివరించారు.సృష్టిలో మాతృత్వం అనేది మహిళకు దేవుడిచ్చిన గొప్ప వరమని,తల్లిపాలు బిడ్డకు ఆహారం,తల్లికి ఆరోగ్యమన్నారు.పుట్టిన పసిబిడ్డకు తొలి ఆహారం తల్లి పాలేనని,తల్లిపాలు బిడ్డకు పట్టించడం చాలా శ్రేయస్కరమన్నారు. అమృతం లాంటి తల్లిపాలతో పుట్టిన బిడ్డ కు అవసరమైన వ్యాధినిరోధకశక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మహిళ వాలంటీర్లు, అంగన్వాడీ సూపర్వైజర్,అంగన్వాడీ టీచర్లు, వార్డ్ ఏఎన్ఎమ్‌లు, స్థానిక మహిళలు, గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

---



## శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి అభిషేకములు

విశాఖపట్నం : శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం మహారాణిపేట విశాఖపట్నం నందు నేడు పునర్వసు నక్షత్రం సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి అభిషేకములు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప కలెక్టర్, కార్య నిర్వహణ అధికారి ఎస్.జ్యోతి మాధవి, సహాయ కార్య నిర్వాహణాధికారి పి.రామారావు మరియు అర్చకులు వేదపండితులు పాల్గొనడం జరిగినది.

---

# కవి సమయం

## యువత

కాలం విలువ తెలుసుకో
కాలానికి అనుకూలంగా మసలుకో
దురలవాట్లకు అవకండి మీరు బానిసలు
తల్లిదండ్రులు పెట్టుకున్నారు మీ మీద ఆశలు
అప్పులు చేసి మరీ చదివిస్తున్నారు చదువులు
వాళ్ళకి చెడ్డపేరు తేవద్దు మీరసలు
కావాలి మీరు అవినీతిని అరికట్టే సింహాలు
కావొద్దు మీరు ఉగ్రవాద పోషకులు
కాలం విలువ తెలుసుకో
కాలానికి అనుకూలంగా మసులుకో

... కవితా రచన
వైదా ఈశ్వరరావు

---

## మాతృత్వం అనేది మహిళకు దేవుడిచ్చిన గొప్ప వరం

### 29వ వార్డ్ కార్పొరేటర్ ఉరికిటి నారాయణరావు



విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం స్థానిక ఛ29వ వార్డ్ లోని దండుబజార్ సచివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని తల్లిపాల యొక్క విశిష్టతను వివరిస్తూఈ సృష్టిలో మాతృత్వం అనేది మహిళకు దేవుడిచ్చిన గొప్ప వరం. తల్లిపాలు బిడ్డకు ఆహారం.తల్లికి ఆరోగ్యం.

పుట్టిన పసిబిడ్డకు తొలి ఆహారం తల్లి పాలు.. తల్లిపాలు బిడ్డకు పట్టించడం చాలా శ్రేయస్కరం. ఒక విధంగా చెప్పాలంటే అమృతం లాంటిదని చెప్పుకోవచ్చు. పుట్టిన బిడ్డ ఎదుగుదల విషయంలో వారికి అవసరమైన వ్యాధినిరోధకశక్తిని పెంపొందించే గుణం మరే ఇతర ఔషధాలకు లేదు ఒక తల్లిపాల మాత్రమే ఉంది ఇది మనందరం గుర్తుంచుకోవాలి. తెలియజేసిన స్థానిక 29వ వార్డ్ కార్పొరేటర్ శ్రీ ఉరికిటి నారాయణ రావు గారు. ఈ కార్యక్రమంలో 30వ వార్డ్ కార్పొరేటర్ శ్రీమతి అప్పలరత్నం గారు ,వార్డ్ మహిళ పోలీస్లు ,అంగన్వాడీ సూపర్వైజర్ రాజేశ్వరి గారు, అంగన్వాడీ టీచర్లు,వార్డ్ ఏఎన్ఎంలు, గర్భిణీలు బాలింతలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

---

## ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా

### గిరిజన దినోత్సవం : ఎమ్మెల్యే కె.భాగ్యలక్ష్మి

**ఆదివాసి దినోత్సవం ఏర్పాట్లపై ఐటీడీఏ పీవో తో సమావేశమైన పాడేరు ఎమ్మెల్యే కె. భాగ్యలక్ష్మి, ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ టి. నర్సింగరావు**



పాడేరు : ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ఆదివాసి దినోత్సవాన్ని నిర్వహిస్తామని పాడేరు ఎమ్మెల్యే కె. భాగ్యలక్ష్మి స్పష్టం చేశారు. ఆదివాసి దినోత్సవం ఏర్పాట్లపై చర్చించేందుకు శనివారం ఆమె పాడేరు ఐటీడీఏ పీవో ఆర్. గోపాలకృష్ణ తో సమావేశం అయ్యారు. ప్రభుత్వం జారీ చేసిన కోవిడ్ నిబంధనలను అనుసరించి కేవలం 150 మంది తో మాత్రమే ఆదివాసి దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె స్పష్టం చేశారు. ఆదివాసి దినోత్సవం నాడు ఆదివాసుల సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా ప్రత్యేక స్టాల్లను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆర్ గోపాలకృష్ణ కు సూచించారు. ఏజెన్సీలో గిరిజన హక్కులు చట్టాలపై అవగాహన కలిగి ఉండి వాటిని పరిరక్షించేందుకు కృషి చేస్తున్న ముగ్గురు గిరిజన వ్యక్తులను ఆదివాసి దినోత్సవం నాడు ఘనంగా నిర్వహిస్తామని ఆమె స్పష్టం చేశారు. ఆదివాసి దినోత్సవ వేడుకలకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పాముల పుష్ప శ్రీవాణిను ఆహ్వానించామని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి స్పష్టం చేశారు. దినోత్సవం నాడు ఆ విగ్రహాన్ని ఆవిష్కరిస్తామన్నారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆర్ గోపాలకృష్ణ తో సమావేశమైన వారిలో ఆమెతో పాటు ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ తమర్బ నర్సింగరావు ఉన్నారు.

---

# తెలుగువారి మహావిష్ణువు శ్రీకాకుళేశ్వరస్వామి

## సంకీర్తన



ఆంధ్ర వల్లభుడు... ఆంధ్ర నాయకుడు... ఆంధ్ర మహా విష్ణువు... ఇంకా మరెన్నో పేర్లతో భక్తుల పూజలందు కుంటు న్నాడు శ్రీకాకు ళేశ్వర స్వామి. కలియుగంలో పాపభారం తగ్గించేందుకు ఈ స్వామి ఆవిర్భవించాడని భక్తుల విశ్వాసం. కృష్ణాజిల్లాలోని ఈ క్షేత్రానికి చారిత్రకంగానూ పౌరాణికంగానూ ఎంతో ప్రాధాన్యముంది.శ్రీకాకుళేశ్వరస్వామి... కృష్ణా జిల్లా ఘంటసాల మండలంలోని శ్రీకాకుళం గ్రామంలో కొలువై ఉన్నాడు. ప్రసిద్ధి చెందిన 108 పుణ్యక్షేత్రాల్లో ఇది 57వదిగా చెబుతారు. శ్రీకాకుళంలో స్వామివారు స్వయంభువుగా వెలసి పాపాలను హరిస్తున్నాడని భక్తుల నమ్మిక. ఈ శ్రీకాకుళ క్షేత్రం సాక్షాత్తూ బ్రహ్మదేవుని ప్రయత్నం మేరకే ఉద్భవిం చిందని పురాణ కథనం. కలి యుగంలో రోజురోజుకీ పాపాలు పెరిగిపోతున్నాయని దేవత లంతా వ్యాకులత చెందారట. వాళ్లంతా చతుర్ముఖ బ్రహ్మతో సహా భూలోకానికి వచ్చి ఒక ప్రదేశంలో మహావిష్ణువు కోసం తపస్సు ప్రారంభించారు. ఆ తపస్సుకి మెచ్చి మహావిష్ణువు ప్రత్యక్షం కాగా... 'భూలోకంలో ఈ ప్రాంతంలోనే మీరు కొలువై ఉండి భక్తుల పాపాలను హరించాలని' వారు కోరారట. అందుకు నారాయ ణుడు సమ్మతించడంతో చతుర్ముఖ బ్రహ్మే స్వయంగా శ్రీమహా విష్ణువును అక్కడ ప్రతిష్టించాడట. బ్రహ్మకు ఆకులమైనందుకు కాకుళమని పేరు వచ్చిందనీ శ్రీహరి ఆచోటనే ప్రతిష్టితు డైనందుకు కాకుళేశ్వరుడిగా కీర్తినొందాడని పురాణ కథనం. ఉపనిషత్తుల ప్రకారం బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులకు వరుసగా సంస్కృత, ఆంధ్ర, ప్రాకృత భాషలు అత్యంత ప్రియమైనవి. ఆంధ్రభాషపై ప్రీతిగల మహావిష్ణువే శ్రీకాకుళంలో కొలువు దీరాడనీ పురాణోక్తి. ప్రాచీనకాలంలో ఇక్కడికి సమీపంలోనున్న నదీమార్గాన వ్యాపారాలు జరుగుతుండేవి. దారినపోయే నావికులు ఈ ప్రాంతానికి వచ్చి స్వామిని దర్శించుకుని వెళ్లేవారట. వాళ్లంతా ఈ ప్రాంతాన్ని సిరికొలను, సిరికికొలను అని పిలిచేవారట. అదే కాలక్రమేణా శ్రీకాకుళంగా మారిందని చెబుతారు. క్రీస్తుపూర్వం నాలుగో శతాబ్దంలోనే ఇక్కడ స్వామికి ఆలయం ఉండేదట. ఆపై ఇక్కడి స్వామి అదృశ్యమైపోయాడట. దాదాపు వెయ్యేళ్లపాటు ఎవ్వరికీ కనిపించలేదట. ఆ తరువాత కొన్నాళ్లకి... ఒరిస్సా పాలకుడ్కెన అంగపాలుడి ప్రధానమంత్రి నరసింహవర్మ ఓసారి కాంచీపురానికి బయలుదేరాడు. మార్గమధ్యంలో కృష్ణా తీరానున్న శ్రీకాకుళానికి వచ్చాడు. ఈ క్షేత్ర మహిమ తెలుసు కుని, అదృశ్యమైన విగ్రహం ఎక్కడుందో కనిపెట్టి పునఃప్రతిష్ట చేయాలని నిర్ణయించుకున్నాడట. దానికోసం ఎన్నో గ్రామాల్లో వెతికినా ప్రయోజనం లేకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యాడట. ఓరోజు రాత్రి స్వామి ఆయన కలలో కనిపించి వేమశర్మ అనే బ్రాహ్మణుడి ఇంటి ఆవరణలో ఉన్నానని చెప్పాడట. వెంటనే నరసింహవర్మ ఆ ప్రాంతానికి వెళ్లి తవ్వకాలు జరపగా విగ్రహం బయటపడింది. దాన్ని శ్రీకాకుళానికి తీసుకొచ్చి పునఃప్రతిష్టించినట్లు చెబుతారు.



## ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులలో
# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని వినతి



గాజువాక: ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని కోరుతూ పెదగంట్యాడ వైకాపా క్యాంప్ ఆఫీస్ వద్ద మార్టుపూడి పరదేశి ఆధ్వర్యంలో గాజువాక వైఎస్సార్సీపీ ఇన్చార్జ్ తిప్పల దేవన్ రెడ్డికి వినతిపత్రం అందజేసారు. శనివారం నిర్వహించిన ఈ కార్య క్రమంలో వారు మాట్లాడుతూ బ్యాక్ లాగ్ పోస్టులలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని, కొన్ని నియోజకవర్గాల్లో బ్యాక్లాగ్ పోస్టులను లబ్ధి పొందుతున్నారని అన్నారు. గాజువాక నియోజక వర్గంలో కూడా ఈ పోస్టులు ఎస్సీ ఎస్టీ నిరుద్యోగులకు ఆవకాశం కల్పించాలన్నారు. అలాగే నామినేటెడ్ పదవుల్లో కూడా ఎస్సీ ఎస్టీ సోదరులకు అవకాశం కల్పించాలని వినతి పత్రం ద్వారా గాజువాక వైసీపీ ఇన్ చార్జ్ తిప్పల దేవన్ రెడ్డిని కోరినట్లు తెలియజేశారు. తిప్పల దేవన్ రెడ్డి స్పందిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బ్యాక్ లాగ్ పోస్టుల్లో దళిత బడుగు బలహీన వర్గాలు కు గాజువాక నియోజకవర్గ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆధ్వ ర్యంలో గాజువాక నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్క నిరుద్యోగికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తిప్పల దేవన్ రెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మార్టుపూడి పరదేశి, రాష్ట్ర వైకాపా మహిళా విభాగం నాయకురాలు గంగులూరి రోజా రాణి, నాయకులు ములకలపల్లి వెంకటేష్, మార్టుపూడి ప్రదీప్, విమల థామస్ తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 3 రిజర్వేషన్ చట్టబద్ధత కై
# రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటన చేయాలి
### గిరిజన సంఘం జిల్లా కమిటీ డిమాండ్



పాడేరు : ఈనెల 9వ తారీఖు న ప్రపంచ ఆదివాసి దినోత్సవం సంద ర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శత శాతం ఉద్యోగాలు స్థానిక గిరిజనులకే ఉండే విధంగా జీవో నెంబర్ 3 చట్టబద్ధం చేస్తున్నట్లు ప్రకటన చెయ్యాలని గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి కొమ్మ పృథ్వి రాజు, జిల్లా అధ్య క్షులు పాలికి లక్కు పాడేరు లో జరిగిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో నెంబర్ 3 సుప్రీంకోర్టు రద్దు చేసి నేటికి 16 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసుల రిజర్వేషన్ సమస్యలను పరిష్కారం చేయకుండా మీనమేషాలు లెక్క పెట్టడం సరైనది కాదని ప్రభుత్వంపై ఆదివాసుల కున్న విశ్వాసం తగ్గుతుందని జీవో నెంబర్ 3 రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించక పోవడం రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యమే ప్రధాన కారణమని ఈ మధ్యకాలంలో జాబ్ క్యాలండర్ విడుదల చేసినప్పటికీ అందులో ఆదివాసుల ప్రస్తావన లేకపోవడం ప్రత్యేక గిరిజన డీఎస్సీ ప్రకటన చేయకుండా 2008లో అర్హత సాధించిన వారికి పోస్టింగ్ ఇవ్వకపోవడం సుప్రీంకోర్టు తీర్పుకు మద్దతుగా రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమశాఖ ద్వారా ఉత్తర్వులు జారీ చేయడం ఆదివాసి సమాజానికి తీవ్ర ద్రోహం చేయడమేనని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసుల హక్కులు చట్టాలను కాపాడే విధంగా తగు నిర్ణయం తీసుకోవాలని జీవో నెంబర్ 3 విషయంలో ముఖ్యమంత్రి స్పష్టత ఇవ్వకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## షుగర్ ఫ్యాక్టరీ రైతులు, కార్మికులకు బకాయిలు వేతనాలు చెల్లించాలని
# కాంగ్రెస్ నాయకుల ధర్నా



**బకాయిలు చెల్లించాలంటూ ఏవో రమణ మూర్తి కి వినతి పత్రం ఇస్తున్న కాంగ్రెస్ నాయకులు**

చోడవరం : చోడవరం సహకార చక్కెర కర్మాగారం లో సభ్య రైతులకు చెల్లించాల్సిన చెరకు బకాయిలు, కర్మాగారంలో పనిచేస్తున్న కార్మికు లకు పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించా లంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫ్యాక్టరీ గేటు ముందు శనివారం ధర్నా చేపట్టారు. అనంతరం ఫ్యాక్టరీ ఏవో పి రమణ మూర్తి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా జనరల్ సెక్రెటరీ ఆర్ ఆర్ నాయుడు, పార్లమెంట్ సమన్వయకర్త మూర్తి యాదవ్, అనకాపల్లి కోటేశ్వర రావు, శ్రీధర్, కొండలరావు, పల్లా వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# 128వ రోజు చేరుకున్న నిరాహార దీక్షలు
### మేము సైతం ప్రభుత్వరంగ రక్షణకై పోరాడతాం




విశాఖపట్నం : ఐద్వా గాజువాక జోన్ కార్యదర్శి సంతోషం, సిఐటియు ఇంటిపనివారి సంఘం ఎం.లక్ష్మి శనివారం నిరాహార దీక్షలను ప్రారంభించారు. వారు మట్లాడుతూ ప్రభుత్వరంగం ఉంది కాబట్టే ఈ రోజు రిజర్వేషన్లు అమలువుతున్నాయి. విశాఖ నగరం అభివృద్ధికి ఉపయోగపడుతున్నాయి. అటువంటి ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుకోవడంలో మహిళలుగా మేము కూడా ముందు ఉంటాము. గాజువాక ప్రాంతంలో అసంఘటిత రంగంలో అనేక మంది మహిళలకు ఉపాధి కల్పించింది. అలాగే పర్మినెంట్ ఉద్యోగులు కూడా వచ్చాయి. ఇటువంటి ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటుపరం చేస్తే మరల 100సం॥రాలు అభివృద్ధి వెనక్కి వెళ్తుతుంది. ముందుతరం పోరాటం సాధించు కున్న ప్రభుత్వ రంగాన్ని అమ్మనీయం. రాష్ట్రంలో ఉండే అన్ని మహిళ సంఘాలను, వర్కింగ్ ఉమెన్ సంఘాలను ఈ పోరాటంలో భాగస్వాములను చేస్తాం. అవసరం అనుకుంటే బిజెపి నాయకులను విశాఖలో తిరగనీయకుండా అడ్డుకుంటాము. స్టీల్ప్లాంట్తో సహా ఎల్.ఐ.సి., బ్యాంకులు, పోర్టులు, రక్షణరంగం, షిప్యార్డ్, బిహెచ్ఇఎల్, బిఎస్ఎన్ఎల్ ఇతర ప్రభుత్వరంగ సంస్థలను ఎంతో మంది త్యాగాలు చేసి సాధించికుంది. వారి త్యాగాలను వృద కాకుండా కాపాడుకుంటాము.ఈ కార్య క్రమంలో ఐద్వా నాయకులు లక్ష్మి, కామేశ్వరి, వేణు, గోరి, దేవి, జ్యోతి, సిఐటియు నాయకులు కె. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కన్యకాపరమేశ్వరి ఆలయం లో శ్రావణమాస పూజలు



విశాఖపట్టణం : వన్ టౌన్ ప్రాంతంలో కురుపాం మార్కెట్ ప్రాంతంలో వున్న శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయం లో శ్రావణమాస పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు పెనుగొండ వెంకట చంద్రశేఖర్, దోమా వెంకట బాలాజీ కుమార్ తెలిపారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా కరోనా కలకలం సృష్టిస్తున్న వేళ, ప్రభుత్వ నిబందనలకనుగుణంగా అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ ఈ సంవత్సరం శ్రావణమాసంలో వచ్చే నాలుగు శుక్రవారాల్లో అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం కల్గించనున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం మహిళలచే సామూహిక కుంకుమ పూజలు నిర్వహించడం లేదని, పరోక్ష పద్ధతిలో భక్తులు గోత్రనామాలు తో పూజలు నిర్వహించ డానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.భక్తులందరు పూజా కార్యక్రమాలు తమ ఇళ్ళలోనే నిర్వహించుకుని అమ్మవారి దర్శన నిమిత్తం మాస్క్ ధరించి మాత్రమే ఆలయానికి రావాలని భక్తులను కోరారు. ప్రతీ శుక్రవారం ఆలయ ప్రాంగణం యావత్తూ భక్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో వంచుకుని శానిటైజేషన్ చేయనున్నట్లు, భక్తులు సామాజిక దూరం పాటంచే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. శ్రావణ మాస ఉత్సవాల్లో భాగంగా మొదటి శుక్రవారం (13-8-2021) అమ్మవారిని రజిత చీర అలంకరణ, రెండవ శుక్రవారం (20-8-2021) బంగారు చీర అలంకరణ, మూడో శుక్రవారం (27-8-2021) ముత్యాలచీర అలంకరణ మరియు నాల్గవ శుక్రవారం (3-9-2021) నాడు అమ్మవారిని ప్రత్యేక అలంకరణ వుంటుందని అన్నారు. ఈ శ్రావణ మాసం ఉత్సవాల్లో మహిళలు కోవిడ్ నిభందనల కనుగుణంగా విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని వారి అనుగ్రహ పాత్రులు కమ్మని కోరారు.

# కళాకారులకు రోటరీ క్లబ్ నిత్యవసర సరుకులు పంపిణీ




విశాఖపట్నం : కరోనా మహమ్మారి ప్రభావం అన్ని రంగాలతో పాటు కళా కారులు పై కూడా తీవ్రంగా పడిందని, ఇటువంటి సమయంలో తమ క్లబ్ ద్వారా చేస్తున్న సాయం కొంతమేర అయినా వారికి ఉపయోగ పడుతుందని రోటరీ క్లబ్ విశాఖ పోర్ట్ సిటీ అధ్యక్షులు డి. విశ్వేశ్వర వర్మ అన్నారు. రోటరీ క్లబ్ విశాఖ పోర్ట్ సిటీ ఆధ్వ ర్యంలో శనివారం విశాఖ మహిళా కళాశాల ఎదురు గా నున్న విశాఖ సెంట్రల్ పార్కు ఆవరణ లో నగర కళాకారులకు 40 మందికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు డి.వి.వర్మ మాట్లాడుతూ కరోణ వల్ల ఎటువంటి సంస్కృతిక కార్యక్రమాలు లేక ఉపాధి కోల్పోయిన కళాకారులు పలు ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టికి వచ్చిన నేపథ్యంలో ఈ విధంగా బియ్యం, నూనె పంచదార వంటి నిత్యావసర సరుకులను అందజేసినట్లు చెప్పారు. ఇదే విధంగా గతం లో కూడా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కళాకారులకు నిత్యావసర సరుకులను అందజేశామని అవసరమైన మేరకు మళ్ళీ రెండో విడతగా కూడా సరుకులు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఉపాధి లేకపోవడం వల్ల కళాకారులు ప్రస్తుత పరిస్థితుల్లో వీధిన పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కరోణ మహమ్మారి రానురాను మరింతగా ప్రబలుతున్న నేపథ్యంలో అందరూ మాస్కు ధరించి, శానిటైజర్ వాడుతూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లో క్లబ్ కార్యదర్శి కె .మారుతి, క్లబ్ కౌన్సిలర్ పి ఎల్ కె మూర్తి, రోటరీ బ్లడ్ బ్యాంక్ చైర్మన్ జి ఎస్ రాజు, సభ్యులు అందే కాశీ విశ్వేశ్వర రావు, అసోకన్, జి. సుబ్రహ్మణ్యం, కళాధర్ రాజు, రవిశంకర్, ఆర్ ఎస్ కాళీ ప్రసాద్ శ్రీమతి ఇందిరా, శ్రీమతి నీరజ, శ్రీ మతి శైలజా మరియు కళాకారుల సంఘం అధ్యక్షులు జనార్ధన్ , సహాయ కార్యదర్శి శివజ్యోతి, జె ఎమ్ ఆర్ నెహ్రూ తో పాటు పలువురు కళాకారులు పాల్గొన్నారు.

# ఎయిర్ కండీషన్ యూనిట్ ప్రారంభం
### - వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



**శీతలీకరణ యంత్రాన్ని ప్రారంభిస్తున్న వీసీ ప్రసాద రెడ్డి**

ఆంధ్రవిశ్వవిద్యాలయం బీచ్రోడ్డులోని కన్వెన్షన్ సెంటర్లో నిర్మించిన సాగరిక ఫంక్షన్ హాల్లో 44 టన్నుల శీతలీకరణ యూనిట్ను 28 లక్షల వ్యయంతో ఏర్పాటు చేశారు. దీనిని శనివారం సాయంత్రం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, డీన్ ఆచార్య పి.మల్లికార్జున రావు, ఎలక్ట్రికల్ ఇంజనీర్ ప్రసాద రెడ్డి, సిఓస్ఓ మహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చేనేత కార్మికుడు మావూరి ప్రసాద్ రావుకు సన్మానము



గాజువాక: 2021 జాతీయ చేనేత కార్మికుల దినోత్సవం సందర్భము పురస్కరించుకొని, విశాఖపట్నం పార్లమెంటరీ జిల్లా మహిళా మోర్చా ఆధ్వర్యంలో మహిళా మోర్చా కార్యదర్శి కింతాడ వసుంధర, చేనేత కార్మికుడైన మాఊరి ప్రసాద్ రావు కి దుశ్శాలువతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం ఫ్రూట్స్ పంచి చేనేత వస్త్రాలు కొనుగోలు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా వసుంధర మాట్లాడుతూ మన అస్తిత్వానికి అసలైన గుర్తింపునిచ్చే చేనేత వస్త్రాలను దరించుదాం, చేనేత రంగా పరిరక్షణకోసం జాతీయ చేనేత దినోత్సవం స్ఫూర్తితో నేతన్నలకు మరింత ప్రోత్సాహాన్ని అందిద్దాం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో సోమేశ్వర రావు, కొండల రావు, జగదీష్ చంద్ర మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ మల్లికార్జున్ను కలిసిన అరకు ఎంపీ దంపతులు



కొయ్యూరు : విశాఖజిల్లా నూతన జిల్లా కలెక్టర్ మల్లికార్జున్ను అరకు ఎంపి గొడ్డేటి మాధవి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ నెల 9వ తేదీన జరగబోయే ఆదివాసీ దినోత్సవం సంబంధించిన పలు కార్యక్రమాలపై చర్చించారు. అదే రోజు 5వేల మంది ఆదివాసులకు ఆర్ఒఎఫ్ఆర్ పట్టాలు అందజేసే లక్ష్యంగా రూపకల్పన చేయాలని కలెక్టర్ను కోరారు. ఆదివాసీ దినోత్సవ సందర్భంగా 9వ తేదీన కలెక్టర్ను పాడేరు ఆహ్వానించారు. పలు సమస్యలపై కలెక్టర్తో క్లుప్తంగా చర్చించారు. ఆమెతో పాటు భర్త శివప్రసాద్ ఉన్నారు.

## మోడీ, అమిత్షాల కబంధ హస్తాల నుండి ప్రభుత్వ రంగాన్ని,
# రైతు వ్యవసాయాన్ని కాపాడుకుందాం
### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాకిరెడ్డి రామునాయుడు పిలుపు



**మాకిరెడ్డి రామునాయుడు**

గొలుగొండ : దేశ ప్రధాని మోడీ, అమిత్షాల కబంధ హస్తాల నుండి ప్రభుత్వ రంగాన్ని, రైతు వ్యవసాయాన్ని కాపాడుకుందాం. దేశాన్ని రక్షించుకుందామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాకిరెడ్డి రామునాయుడు పిలుపునిచ్చారు. శనివారం గొలుగొండ మండలం ఎర్రవరం రాజులబాబు గుడి వద్ద సిపిఐ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఏడు సంవత్సరాలు పరిపాలన చేస్తున్న మోడీ, అమిత్షాలను ప్రజలను కాల్చుకొని తింటున్నారన్నారు. ఎన్నికల ముందు 30 రోజుల్లో అధిక ధరలను తగ్గిస్తామని అధికారంలోకి వచ్చిన పెద్ద మనుషులు ప్రతిరోజు డీజిల్, పెట్రోల్, గ్యాస్ అన్ని రకాల నిత్యావసర ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి సామాన్యులు బతకలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. 10 కేంద్ర కార్మిక సంఘాలు, 400 స్వతంత్ర ఫెడరేషన్లు, 500 రైతు సంఘాలు, మహిళా, వ్యవసాయ కార్మిక తదితర అన్ని ప్రజాసంఘాలు కలుపుకొని దేశం సురక్షితంగా ఉండాలంటే దేశంలో ఉన్న కోటానుకోట్ల కార్మికులు, రైతులు, రైతు కూలీలు, చేతివృత్తుల సహా దేశ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ రంగ పరిశ్రమలు, బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి, బ్యాంకులు, రైల్వే, గనులు (విశాఖ స్టీల్ ప్లాంట్) బిజెపి, ఆర్ఎస్ఎస్ దేశ భక్తి ముసుగులో దేశ సంపదను కొల్లగొట్టి ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు దోచి పెడుతున్నారన్నారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో జాతీయ స్థాయి అన్ని ప్రజా సంఘాలు పిలుపుమేరకు ఆగస్టు 9న సేవ్ ఇండియా ఆందోళనకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు మేకా సత్యనారాయణ, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఎల్వి.రమణ, మాజీ ఎంపిపి బివి.రమణ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జి.రాధాకృష్ణ, మండల కార్యవర్గ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## వడ్లపూడి రైల్వే వాగన్ వర్క్ షాప్ లో
# స్థానికులకు ఉపాధి కల్పించాలని వినతి



గాజువాక: వడ్లపూడి రైల్వే వాగన్ వర్క్ షాప్ లో స్థానికులకు ఉపాధి కలిపించాలని కోరుతూ 87వ వార్డ్ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో గాజువాక వైస్సార్సీపీ ఇంచార్జి తిప్పల దేవన్ రెడ్డికు శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దేవన్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే నాగిరెడ్డి చొరవతో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నిరుద్యోగ యువత కు ఉపాధి కోసం మానేజ్మెంట్ తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు.

అలాగే ఏపీ ఐఐఎస్సి నిర్వసితులకు కూడా ఉపాధి కల్పించేందుకు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, ఆడారి శ్రీను, దాసరు అప్పుడు, సబ్బవరపు ఈశ్వర్రావు, గాలి ఆనంద్, బోండా గోవిందరాజులు, జె. విజయ కుమార్, గిరాడ అప్పన్న, గుంటల శ్రీను, జాజులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తపాల శాఖ ఖాతాల్లో డబ్బు మాయం

**- దాచుకున్న డబ్బు దోచేసిన బిపియమ్. - లబో దిబో అంటున్న అమలాపురం గ్రామస్తులు**



ప్రజల సొమ్మును దోచేసిన తపాలా శాఖ ఉద్యోగి చిందాడ అప్పారావు

విశాఖ జిల్లా (నర్సీపట్నం) : పోస్టల్ ఖాతాలో దొంగలు పడి పేదల సొమ్ము కాజేస్తున్నా... ఉన్నతాధికారులు మాత్రం ఉలుకూ పలుకూ లేకుండా ఉంటున్నారు. సంవత్సరాలు తరబడి బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ లో పై తనిఖీలు నిర్వహించకపోవడం తో ఇష్టారాజ్యంగా ప్రజల సొమ్ము చేసుకుంటున్నారు. సంవత్సరాల తరబడి ప్రభుత్వ స్టాంపులు వేస్తూ, సేవింగ్ ఖాతా పుస్తకాల్లో దొంగ లెక్కలు చెబుతూ ప్రజలను మోసగించిన ఘరానా బ్రాంచ్ పోస్ట్ మాస్టర్. ఆ గ్రామంలోని ప్రజలంతా దాచుకున్న డబ్బులు పై కన్నేశాడు.పదకం ప్రకారం ప్రజలు దాచుకున్న డబ్బులు దొంగిలించి అన్నీ సమకూర్చుకున్నాడు. విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తులు సర్పంచ్ శెట్టి శ్రీను కుపిర్యాదు చేసారు. పంచాయతీ కార్యాలయానికి పిలిపించి పెద్దలు అందరూ పంచాయతీ చేశారు. దర్జాగా అటు ప్రభుత్వం నీ,ఇటు ప్రజలనూ మోసం చేసినట్లు రుజువైంది. దీంతో శుక్రవారమే గ్రామ పెద్దల కాళ్ళు పై పడి 24 గంటల్లో అందరు డబ్బు తిరిగి ఇచ్చేస్తానని ఒప్పందానికి వచ్చాడు

ఆయొక్క పోస్టల్ శాఖ ఉద్యోగి. వివరాల్లోకి వెళితే విశాఖ జిల్లా నర్సీపట్నం మండలం అమలాపురం పంచాయతీ లోని చిందాడ అప్పారావు అనే వ్యక్తి ప్రభుత్వ తపాలాశాఖల బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వారు సైతం ఇతని దగ్గర పొదుపు ఖాతాలో సొమ్ము జమ చేయడం జరుగుతూ వచ్చింది. ఇతను కూడా ప్రతి నెలా వారి దగ్గర్నుంచి తీసుకున్న సొమ్మును తన సొంత జేబులో వేసుకుంటూ విలాసాలకు, సమాజంలో గౌరవంగా జీవించేందుకు అత్యున్నత లైఫ్ స్టైల్ ను అలవాటు చేసుకున్నాడు. రాజకీయ నాయకుల తో సహవాసం అలవర్చుకున్నాడు. ఇందులో భాగంగానే అతను పొందిన అతను దొంగలించిన డబ్బుల్లో కొంత నర్సీపట్నం లో ఒక వ్యక్తి తో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. విషయం బయటకు రాకుండా ఉండేందుకు నర్సీపట్నంలో ఒక దళిత రాజకీయ నాయకుడితో బేరసారాలు చేసినట్లు సమాచారం.

ప్రస్తుతం గ్రామంలో సదరు తపాలా శాఖ ఉద్యోగి డబ్బులు చెల్లిం చలేక చేతులెత్తేయడంతో విలేకర్ల ద్వారా విషయాన్ని తెలుసుకున్న ఉన్నతాధికారులు గ్రామానికి వెళ్లి విచారణ చేపట్టారు. ప్రస్తుతం గ్రామంలో విచారణ జరుగుతోంది. ఎవరికి ఎంత ఇవ్వాలో అనేది పూర్తిగా ఇంకా లెక్క తేలడం లేదు. వలస వెళ్ళిన వారు కూడా ఉండటంతో వారు ఖాతాలో జమ చేసిన సొమ్ము కూడా ఇంకా లెక్కలోకి రావాల్సిన అవసరం ఉంది. ఇటువంటి పాప భూయిష్టమైన మనస్తత్వం కలిగిన వ్యక్తులను ప్రభుత్వం శిక్షించి బాధితులకు న్యాయం చేయాలని గ్రామ పెద్దల కోరుతున్నారు.

# తల్లిదండ్రులు లేని పిల్లలను ఏకం చేసిన ముస్లిం పెద్దలు

***- వివాహానికి హాజరై ఆ దంపతులకు దీవించిన బొడ్డు దంపతులు***

***- తమ వంతు సాయంగా బియ్యం అందజేత***

కృష్ణలంక : తల్లిదండ్రులు లేని పిల్లలకు ఈ రోజుల్లో వివాహం కావడమనేది చాలా కష్టతరమని, అటువంటి పిల్లలను గుర్తించి మన వంతు బాధ్యతగా వివాహాలను జరిపించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని ఆంధ్రప్రదేశ్ నాగవంశం కార్పొరేషన్ ఛైర్ పర్సన్ బొడ్డు అప్పల కొండమ్మ, బొడ్డు అప్పల నాయుడు తెలిపారు.లి ఇటీవల 17వ డివిజన్ కు షేక్ బాజీ అనే ఓ యువకుడు తల్లిదండ్రులిద్దరిని కోల్పోయారు. అదేవిధంగా భవానీపురానికి చెందిన రహిత అనే ఓ యువతి కూడా తల్లిదండ్రులను కోల్పోయింది. ఈ నేపథ్యంలో కొంతమంది ముస్లిం పెద్దలు ఆ ఇద్దరిని గుర్తించి శనివారం వివాహం జరిపించారు. లిఈ మేరకు స్థానిక ముస్లిం పెద్దల ఆహ్వానం మేరకు ఏపీ నాగవంశం కార్పొరేషన్ ఛైర్ పర్సన్ బొడ్డు అప్పల కొండమ్మ, బొడ్డు అప్పల నాయుడు దంపతులు వివాహ వేదిక వద్దకు వెళ్లి స్వయంగా నూతన వధువరులను ఆశీర్వదించారు.లి అనంతరం విందు ఏర్పాటులో భాగంగా తమ వంతు సాయంగా బియ్యం అందించారు. ఈ సందర్భంగా నాగవంశ కార్పొరేషన్ ఛైర్ పర్సన్ దంపతులు మాట్లాడుతూ లిఇరువురు కూడా తల్లిదండ్రులు లేరనే లోటును త్వరలోనే భర్తీ చేసుకోవాలని, మీ కాపురాన్ని మీరే నిలబెట్టుకోవాలన్నారు. ఇద్దరు కూడా ఒకరినొకరు అర్థం చేసుకొని,



చక్కటి దాపత్య జీవితాన్ని కొనసాగించాలని, ఎటువంటి విబేధాలకు తావు లేకుండా ఆదర్శ దంపతులుగా నిలవాలన్నారు.

## పేదలపై మోపిన పన్నుల భారాన్ని
# రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలి




విశాఖపట్నం : రాష్ట్ర ప్రభుత్వం అమానుషంగా పెంచుతున్న ఆస్థి విలువ ఆధారిత పన్ను పెంపునకు నిరసనగా 27వ వార్డ్ టీడీపీ ఆధ్వర్యంలో శ్రీనగర్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి వార్డులో పలు ప్రాంతాల్లో పర్యటించిన అనంతరం బైక్ ర్యాలీగా బయలుదేరి నేడు జరగనున్న జీవీఎంసీ కౌన్సిల్ సమావేశానికి హాజరు కానున్న వార్డ్ కార్పొరేటర్ శ్రీ గొలగాని వీరారావు బుజ్జి కి సంఘీభావంగా జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకు ఊరేగింపుగా వెంట వెళ్లారు. వార్డ్ కార్పొరేటర్ శ్రీ గొలగాని వీరారావు బుజ్జి మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే196,197 మరియు 198 జీవోలు ఉపసంహరించుకోవాలి అని ఒక్క ఛాన్స్ ఇస్తే చాలు పేదల బ్రతుకులు బంగారుమయం చేస్తానని చివరికి అంధకారంలోకి నెట్టేస్తున్నారు అని జీవీఎంసీ 27వ వార్డ్ కార్పొరేటర్ శ్రీ గొలగాని వీరారావు బుజ్జి అన్నారు. వార్డ్ టీడీపీ అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ పేదోళ్ళు నివసించే ఇంటికి 120/- రూపాయలు, వాణిజ్య, వ్యాపారస్తులకు 200/- రూపాయల నుండి 15000/- రూపాయల వరకు యూజర్ చార్జీలు పెంచడం దారుణమని చివరికి పేదోడి మరుగు దొడ్డికి కూడా ఒక్కదానికి 40/- రూపా యలు పన్ను విధించడం వైసీపీ ప్రభుత్వానికే చెల్లింది అని ఆయన అన్నారు. పార్లమెంటరీ పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి పి.వి.రమణారావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం నవరత్నాలు ప్రజలకు ఇస్తాను అని జగన్మోహన్ రెడ్డి నవగ్రహాలు చుట్టూ అప్పులు కోసం ప్రదక్షిణలు చేస్తున్నారు అని ఆస్తి విలువ ఆధారిత పన్ను జీవో ప్రజలు నడ్డి విరుస్తుందని దీని పై ప్రజలు స్వచ్చందంగా తిరగబడి ప్రతిపక్ష పార్టీ అయిన టీడీపీకి అండగా ఉండాలని అప్పుడే వైసీపీ ప్రభుత్వం మెడలు వంచి జీవో చేయించగలమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ప్రధాన కార్యదర్శి %ా%. లక్ష్మీశివప్రసాద్, పోలారావు, గురునాధ రావు, కనకారావు, జగన్, సింహాద్రి, గంగరాజు, గుర్రాచారి, వెంకన్న, టి.వి.రెడ్డి, నాగభూషణం, వసంత మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# 31వవార్డులో పలు సమస్యలకు పరిష్కారం



విశాఖపట్నం : విశాఖ జీవీఎంసీ పరిధి 31 వ వార్డు గాజులవీధి మంచినీటి కుళాయిలు నుండీ మురుగు నీరు వస్తోందని స్థానికులు వార్డు కార్పొరేటర్ స్వర్గీయ వానపల్లి రవికుమార్ సతీమణి వానపల్లి గాయత్రీ ఫణి కుమారి దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే ఆమె స్పందించి వార్డు టీడీపీ అధ్యక్షుడు సారిపల్లి మహేష్ కు తెలియజేయడంతో ఆయన హుటా హుటిన శనివారం వార్డులో పర్యటించి నీటి నమూ నాలను సేకరించి జీవీఎంసీ యూజిడి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.. అలాగే బొడ్డు నాయుడుతోట, కృష్ణా గార్డెన్స్ తదితర ప్రాంతాల్లో కూడా పర్యటించారు. కార్యక్రమంలో స్థానిక నేతలు అప్పారావు, వరలక్ష్మి, రవి, వెంకీ, వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సత్యదేవుని సన్నిధిలో ప్రాకార సేవ



అన్నవరం : తూర్పు గోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్య నారాయణ స్వామివారి సన్నిధిలో శనివారం శ్రీ సత్యదేవుని ప్రాకార సేవ వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు శ్రీస్వామి, అమ్మ వార్ల ఉత్సవ మూర్తులను వివిధ రకముల సుగంధభరితమైన పుష్పములతో అలంకరించి వెండి పల్లకి పై ఆశీనులు గావించి వేదపండితుల మంత్రోచ్ఛరణ, మంగళ,వాయిద్యాల నడుమ ఆలయ ప్రాంగణంలో కోవిడ్ నిబంధనలను పాటిస్తూ అతి కొద్ది మంది సిబ్బందితో ముమ్మారు ప్రదక్షిణ గావించారు.

ఈ కార్యక్రమంలో.....

ఆలయ ఏఈవో దామెర. కృష్ణారావు, ఆలయ సూపరింటెండెంట్ బలువు సత్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాలా సీతారామన్ ని కలిసిన ఆంధ్రప్రదేశ్ క్రాఫ్టు కౌన్సిల్ బృంద



విశాఖపట్నం : జాతీయ చేనేత దినోత్సవం 2021 సందర్భంగా, క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ బృంద సభ్యులు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలవడానికి మరియు సంభాషించడానికి ప్రత్యేకమైన అవకాశాన్ని పొందారు. నిర్మలా సీతారామన్ చేనేత పట్ల ఆమె మక్కువ చూపారు. క్రాఫ్టు కౌన్సిల్ బృంద సభ్యులతో ఆర్థిక మంత్రి పరస్పర చర్చలు ఫలవంతంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో బిజెపి లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులు రీ పివిఎన్ మాధవ్ ఉన్నారు. సమావేశంలో క్రాఫ్టు కౌన్సిల్ ప్రెసిడెంట్ అమ్మాజీ రాయుడు ఆంధ్రా హస్తకళలతో బొమ్మలు మరియు మంగళగిరి నుండి ఒక చీర, ఎటికొప్పాక బొమ్మలు, ఈ ప్రాంతానికి చెందిన ఇతర హస్తకళలు మరియు నేతపని ఉన్న కళాక్రుతులను బహూ కరించారు. ఈ బృందంలో రేణుకా రాణి, వాణి గన్నమణి, నళిని, పద్మజ, శిల్పా దంతు మరియు భాగవతుల జయ పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో క్రాఫ్ట్ కౌన్సిల్ చేపట్టిన కార్యకలాపాల గురించి ఈ బృందం ఆర్థిక మంత్రికి వివరించారు మరియు ఆంధ్రప్రదేశ్ విడిపోయినప్పటి నుండి ఈ క్రాఫ్ట్ కౌన్సిల్ కార్యకలాపాలు నిర్వహించడానికి తగినంత స్థలం లేదని చెప్పారు. మరిన్ని హస్తకళల కార్యకలాపాలు నిర్వహించడానికి ఒక భవనం కోసం వారు ఆమెను అభ్యర్థించారు. కౌన్సిల్ పనిపై ఆర్థిక మంత్రి క్రియాశీల ఆసక్తిని కనబరిచారు మరియు ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి బి. రాజేంద్రనాథ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సంభాషణ చేస్తున్నప్పుడు, రాష్ట్ర ఆర్థిక మంత్రి విశాఖపట్నంలో అటువంటి ప్రాంతం సముచితంగా ఉంటుందని పేర్కొన్నారు మరియు రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రాఫ్టు కౌన్సిల్ తో సన్నిహితంగా పనిచేస్తుందని హామీ ఇచ్చారు. ఇది ఈ కౌన్సిల్ ప్రత్యేకంగా రాష్ట్రంలో నేత కార్మికులకు మరియు చేతివృత్తుల వారికి చేపట్టిన కార్యకలాపాలకు ప్రోత్సాహాన్ని అందిస్తుంది. రాష్ట్రంలో మూడేళ్ల నుంచి కార్యాచరణ చేస్తోంది. క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కళాకారులు మరియు డిజైనర్ల మధ్య మధ్యవర్తిగా పనిచేస్తోంది. ఇది స్థానిక నేత కార్మికులు మరియు చేతివృత్తుల వారిని ప్రోత్సహిస్తోంది, ప్రాంతీయ నేత పనివారలకు అవగాహన పెంచుతోంది మరియు కనుమరుగవుతున్న చేతిపనులను పునరుద్ధరిస్తోంది.



### జ్ఞానాపురం కూరగాయల వ్యాపారులు ఆవేదనను
### మేయర్‌కి నతిపత్రం ద్వారా తెలియజేసిన
### 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు

విశాఖపట్నం : జివియంసి గౌరవ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారిని కలిసి జీవో నెం. 56 వలన ఇబ్బందులు పడుతున్న జ్ఞానపురం కూరగాయల వ్యాపారులు ఆవేదన వారి యొక్క కష్టాలు నష్టాలను వినతిపత్రం ద్వారా మన 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు చేతుల మీదుగా జివియంసి గౌరవ నగర మేయర్‌కి అందజేశారు.

అలాగే సమస్య పరిష్కా రానికి ఎలాగైనా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని 35వ వార్డ్ కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు కోరారు.

# ఐక్యత తోనే సమస్యల పరిష్కారం

## ఘనంగా యస్సి, ఎస్టీ ఆర్టీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవం



విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : నర్సీపట్నం ఆర్టీసీ డిపోలో ఉన్న ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.స్తానిక మార్కెట్ యార్డు లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన సభలోఆర్ టి సి లో ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్ లలో రిజర్వేషన్లు పునరుద్ధ రించాలని, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల పట్ల ఉన్నతాధికారులు వివక్ష ఆపాలని వి ద సం ఐక్యవేదిక కన్వీనర్ డాక్టర్ బూసి వెంకట రావు డిమాండు చేశారు. నర్సీపట్నం లో జరిగిన ఆర్ టి సి దళిత ఉద్యోగుల సమ్మేళనం లో వారు మాట్లాడుతూ ఆర్ టి సి కార్పొరేషన్ గా ఉన్నప్పుడు ఎస్సీ ఎస్టీ లు పోరాడి సాధించుకున్న ప్రమోషన్ లో రిజర్వేషన్లు విధానం విలీనం తరువాత సర్కారు నిలిపి వేయడం అన్యాయమన్నారు. ట్రేడ్ యూనియన్లు అసోసియేషన్‌లు గా మార్పు చెందిన నేపథ్యంలో వాటితో ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సంఘాల ను కూడా గుర్తించి కార్మిక చర్చలు లో బాగ స్వాములు చేయాలని డిమాండ్ చేశారు.. రాజ్యాంగ ఫలాలు పొందిన ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు దళిత సమాజానికి రుణపడి ఉన్నారని మీరు కేవలం ఆర్థిక పోరాటాలకు పరిమితం కాకుండా సామాజిక ఉద్యమాలలో దళిత సంఘాలతో కలిసి రావాలని పిలుపునిచ్చారు.ఈతలపాక సుజాత నర్సీపట్నం డిపో నుండి కార్యదర్శి ఈ.దాసు సీహెచ్ గోవింద వి.దేముడు ఎమ్.పి రావు చిట్టిబాబు ఛైర్మన్ జి.ఎస్.బాబు వై. ఈ.రావు కె.చిన్న వి.ఎ.రావు అనకాపల్లి నుండి మర్రా చంద్ర శేఖర్ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి ఎమ్.ఎ రాజు. డికేయస్ యస్ నాయకులు చిట్ల చలపతి వై.పాపారావు ఆర్టీసీ లో వివిధ డిపోల సంబంధించి అధ్యక్ష కార్యదర్శులు హాజరయిరి. నర్సీపట్నం డిపో అధ్యక్ష కార్యదర్శి లను పూల మాలలతో సత్కరించారు.

# పొందూరు ఖ్యాతి మరింత పెంచాలి

## హేండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటుకు కృషి
## కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్









శ్రీకాకుళం : పొందూరు ఖ్యాతి మరింత పెంచాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ పిలుపు నిచ్చారు. శ్రీకాకుళం జిల్లాలో ఖాదీ పరిశ్రమకు ప్రసిద్ధి చెందిన పొందూరులో చేనేత దినోత్సవ కార్యక్రమంలో శనివారం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆంధ్ర ఫైన్ ఖాదీ కార్మిక అభివృద్ధి సంఘం భవన ప్రాంగణంలో ఖాదీ నేత ప్రక్రియను సీతారామన్ పరిశీలించారు. 50 నేత విధానాన్ని పరిశీలించారు. ఖాదీ వడికే విధానం, చరఖాలను ఏర్పాటు చేశారు. ఖాదీ భవనం శిథిలావస్థలో ఉండటం వలన నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రాంగణంలో మొక్కలను నాటి మొక్కల ప్రశస్తిని తెలిపారు. మహాత్మ గాంధి పొందూరు ఖాదీ నాణ్యత పట్ల ఎంతో ఆసక్తి చూపారని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ఖాదికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. ఖాదీ బాగుపడాలనీ పిఎం చాలా పథకాలు ప్రకటించారని ఆమె అన్నారు. 2015వ సంవత్సరంలో ప్రధాన మంత్రి జాతీయ చేనేత దినోత్సవాన్ని ప్రకటించినట్లు విరించారు. ఖాదీ కార్మికులు అభివృద్ధి చెందాలని, ప్రత్యేకంగా బాగుపడాలనే ఆయన తపన అని చెప్పారు. తేనె ఉత్పత్తి ద్వారా అభివృద్ధి చెందాలన్నారు. ఖాదీ పట్ల ప్రజల ఆదరణ పెరిగిందన్నారు. పిఎం జాతీయ చేనేత దినోత్సవంను జరుపుకునే ఏర్పాట్లు చేశారనీ అన్నారు. 2014 సంవత్సరంలో రూ.9 వేల కోట్లుగా ఉన్న ఖాదీ ఉత్పాదకత 2021 నాటికి రూ.18 వేల కోట్లకు పెరిగిందని ఆమె వివారించారు. ఖాదీకి చాలా ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు. అయితే కార్మికులకు గిట్టుబాటు ధరలు లేదని ఆమె పేర్కొంటూ మెగా హండ్లుమ్ క్లస్టర్ లు ఏర్పాటు చేశామని చెప్పారు. రాష్ట్రంలో మంగళగిరిలో ఒక క్లస్టర్ వచ్చిందని, పొందూరులో సంఖ్య తక్కువగా ఉండటంతో క్లస్టర్ ఏర్పడలేదని గ్రహించినట్లు చెప్పారు. పొందూరులో క్లస్టర్ ఏర్పాటుకు టెక్స్ టైల్ మంత్రి తో మాట్లదాడుతామని మంత్రి తెలిపారు. ముద్ర లోన్ ల ద్వారా అనే రంగాలకు రుణాలు ఇవ్వవచ్చనీ, ప్రతి బ్యాంకు బ్రాంచ్ ద్వారా స్టాండ్ అప్ లోన్ ఇవ్వాలని ఆమె వివరించారు. 500 మంది చేనేత కారులు పొందూరులో ఉన్నారనీ వారికి రుణాలు మంజూరు చేసి ప్రోత్సహించాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న లీడ్ బ్యాంక్ అధికారులను జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేసి చేనేత కార్మికులకు ఎవరెవరికి ఏ ఏ ఋణాలు మంజూరు చేశారు, ఎందుకు ఇచ్చారో చర్చించాలని ఆమె కోరారు. ఎస్.సి., ఎస్.టి. మహిళలల్లో ఎవరికైనా ఒక బ్రాంచ్ లో లోన్ మంజూరు చేయవచ్చునని వెల్లడించారు. పొందూరు ఖాదీ అభివృద్ధిలో ఏ ఒక్క రాజకీయ పార్టీ అడ్డు చెప్పదని, ఖాదీ అభివృద్ధి చెందాలనే ఆకాంక్ష అన్ని రాజకీయ పార్టీలలో ఉందన్నారు. పొందూరు మరియు పరిసర ప్రాంతాల్లో అధిక సంఖ్యలో చేనేత కార్మికులు ఉన్నారని, వారికి నాబార్డు బ్యాంకు, లీడ్ బ్యాంక్ ద్వారా రుణాలు మంజూరు చేయాలని పేర్కొన్నారు. మెగా క్లస్టర్ ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. బ్యాంకుల ద్వారా ఎంత మంది కార్మికులకు రుణాలు ఇచ్చారో బ్యాంకులు మరోసారి ఏర్పాటు చేసే ప్రదర్శనలలో పెట్టాలని కోరారు. గాంధీ జయంతి అక్టోబర్ 2 వ తేదీ నాటికి 50 శాతం రుణాలు పెంచాలనీ బ్యాంకులను ఆదేశించారు. 3 వేల రాట్నాలు ఉండాలన్నారు. చేనేత వృత్తిని పెంచితేనే పొందూలో ఉన్న సమస్యలు తీరుతాయని చెప్పారు. జేమ్ - ప్రభుత్వ ఎలక్ట్రానిక్ మార్కెటింగ్ ద్వారా కొనుగోలు అమ్మకాలకు మంచి ప్లాట్ ఫారం అని దానిలో పొందూరు ఖాదీనీ చేర్చాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు. పొందూరు పేరెన్నిక గల ప్రదేశం అని, అందరికి మనసులో పొందూరు ఉందని అన్నారు. పొందూరు గ్రామంలో గడపడం ఆనందంగా ఉందనీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పలువురు లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసారు. ప్రదర్శనలను పరిశీలించారు.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ పొందూరు ఖద్దరు అత్యంత ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యమాలను చేపడుతోందని పేర్కొన్నారు. సూర్యోదయం నుండి శ్రమించే శ్రామికులు ఉన్నారని ఆయన పేర్కొంటూ చేనేత, ఖాదీనీ ప్రోత్సహించాలని కోరారు. రాష్ట్ర శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ నూలు పోగుతో సాంస్కృతిక బంధం ఉందన్నారు. గాంధీజీ తన కుమారుడిని పొందూరు పంపించి నాణ్యతను పరిశీలించనున్నారు. ప్రతిభా పాటిల్ కూడా ఇక్కడి వస్త్రాలను ధరించేవారు. బిల్ క్లింటన్ సైతం ఖాదీ వస్త్రాలు చూసి మురిసి పోయారని చెప్పారు. నేతన్నకు ఆదాయం లేక, తగిన వసతి లేక నిరాశ నిస్పృహలకు లోను అవుతున్నారని చెప్పారు. ఖాదీనీ నిర్లక్ష్యం చేస్తే సంస్కృతికి చెదలు పట్టినట్లే అని ఆయన వివరించారు. ఖాదీ ఫర్ నేషన్, ఖాదీ ఫర్ ఫేషన్ గా చేసుకోవాలని పిలుపు నిచ్చారు. నేతన్నలకు ఆర్థిక సహాయంను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. ఖాదీ అభివృద్ధి సంస్థకు వై.యస్.ఆర్ జీవన సాఫల్య పురస్కారం అందించామని తెలిపారు. ఖాదీ అభివృద్ధికి సహకరించాలని, శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి సామర్థ్యం పెంపు చేయాలని, ఆధునాతన పరికరాలు అందజేయాలని కోరారు. పొందూరుతో పాటు వివిధ ప్రాంతాల్లో చేనేత కార్మికులు ఉన్నారని పేర్కొన్నారు.

పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ పొందూరు ఖాదీ ఒక సాంప్రదాయం, సంస్కృతి అన్నారు. జియోగ్రాఫికల్ ఐడెన్ ఐడెంటిటి కల్పించాలన్నారు. ఖాదీ భవనం శిధిలావస్థకు చేరిపోతే రాబోయే తరాలకు అందించాలనే ఉద్దేశంతో కార్మికులే నిధులు సమకూర్చుకొని పైకప్పులు వేసినట్లు వివరించారు.

జిల్లా కలెక్టర్ శ్రీ కేష్ లాఠకర్ మాట్లాడుతూ స్వదేశీ ఉద్యమం ఆధారంగా జాతీయ చేనేత దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఖాదీ ఉత్పత్తి క్లస్టర్ ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరుగుతోందని చెప్పారు. ఆర్థిక సహాయక కార్యక్రమాలను అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. గ్రామ సచివాలయం విధానం ద్వారా పారదర్శకంగా సామాజిక ఆడిట్ సాగుతోందన్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఒక మార్పు రాగలదని భావిస్తున్నామని చెప్పారు. జిల్లాలో శత శాతం డిజిటలైజేషన్ చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇప్పటికే కొంత డిజిటలైజేషన్ ద్వారా ట్రాన్సెక్షన్ జరుగుతోందని వివరించారు.

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిరమ్మలా సీతారామన్ చేతుల మీదుకు స్వయం సహాయక సంఘాలకు 350 కోట్ల రూపాయల చెక్కు ఋణంగా అందజేశారు. ఇందులో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శ్రీకాకుళం ప్రాంతీయ కార్యాలయం 200 కోట్ల రూపాయలు స్వయం సహాయక సంఘాలకు ఋణాలు మంజూరు చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, పార్లమెంట్ సభ్యులు జి.వి.ఎల్. నరసింహారావు, బెల్లం చంద్రశేఖరరావు, శాసనమండలి సభ్యులు పివిఎన్ మాధవ్, శాసన సభ్యులు గొర్లే కిరణ్ కుమార్, కేంద్ర ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శి సంజీవ్ కౌశిక్, రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.ఎస్.రావత్, జాయింట్ కలెక్టర్లు సుమిత్ కుమార్, కే.శ్రీనివాసులు, హిమాంశ్ కౌశిక్, సబ్ కలెక్టర్ వికాస్ మర్మాట్, ఆర్. శ్రీరాములు నాయుడు, ఆర్డీఓ ఐ. కిషోర్, వివిధ బ్యాంకుల అధికారులు సిజియం అండ్ ఎస్ఎల్బిసి కన్వీనర్ వి. బ్రహ్మానంద రెడ్డి, నాబార్డ్ జియం ప్రమోద్ కుమార్ సోని, జియం ఎఫ్ఐ చౌదరీ పి. రామకృష్ణ, జనరల్ మేనేజర్లు కెఎస్డి సివ వర ప్రసాద్, మహ్మాద్ విన్సెంట్, వివేక్ కుమార్, నాగరాజు, అమిత్ శ్రీవాత్సవ్, మన్మయ్య, ఎన్. రాజయ్య, డిజిఎంలు జి. గామి, పి. కృష్ణయ్య, బిజెపి సుధాకర్, ఎన్. జెజేశ్వరరావు, సిజియం సుధీర్ కుమార్ జన్వర్, ఆప్కో చైర్మన్ ఆర్. శ్రీనాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అంతకు ముందు పొందూరు మార్కెట్ యార్డులో వివిధ బ్యాంకులు, పొందూరు కార్మికులు ఏర్పాటు చేసిన ఖాదీ వస్త్రాలు, వివిధ స్టాల్స్ ను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.




















# భారత్‌కు 'గోల్డెన్' ముగింపు








టోక్యో: టోక్యో ఒలింపిక్స్‌లో భారత్ అథ్లెట్ నీరజ్ చోప్రా అద్భుతం చేసి చూపించాడు. జావెలిన్ త్రో ఫైనల్లో భాగంగా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన నీరజ్ చోప్రా ఏకంగా స్వర్ణం కొల్లగొట్టాడు. మొదటి నుంచి రౌండ్‌లోనే 87.03 మీటర్లు విసిరి టాప్ పొజిషన్‌లో ఉన్న నీరజ్ రెండో రౌండ్‌లోనూ పూర్తి ఆధిపత్యం ప్రదర్శించాడు. ఈసారి ఏకంగా 87.58 మీటర్లు విసిరి సీజన్ బెస్ట్ నమోదు చేశాడు. ఆ తర్వాత మూడో రౌండ్లో 76. 79 మీటర్లు విసిరినప్పటికి తొలి రెండు రౌండ్లలో స్పష్టమైన ఆధిక్యం కనబరచడంతో తొలి స్థానంలో కొనసాగాడు. ఇక నాలుగో బీఐదో రౌండ్‌లో త్రో వేయడంలో విఫలమయ్యాడు.ఇక చివరగా ఆరో రౌండ్‌లో 84.24తో ముగించాడు. ఓవరాల్‌గా 87.58తో సీజన్ అత్యుత్తమ ప్రదర్శనతో స్వర్ణం దక్కించుకున్నాడు. ఇక భారత్‌కు వ్యక్తిగత విభాగంలో స్వర్ణం తెచ్చిన రెండో ఆటగాడిగా నీరజ్ చోప్రా చరిత్రలోకెక్కాడు. 2008 బీజింగ్ ఒలింపిక్స్‌లో షూటింగ్ విభాగంలో అభివన్ బింద్రా భారత్‌కు తొలి స్వర్ణం అందించాడు. హర్యానాకు చెందిన నీరజ్ చోప్రా పానిపట్ జిల్లాలోని కందారా గ్రామంలో 1997, డిసెంబర్ 24న జన్మించాడు. చండీఘర్‌లోని డీఏవీ కాలేజ్‌లో చదువుకున్న నీరజ్ చిన్న వయసులోనే ఇండియన్ ఆర్మీకి సెలక్ట్ అయ్యాడు. ప్రస్తుతం భారత సైన్యంలో నాయక్ సుబేదార్‌గా పనిచేస్తోన్నాడు.

2018 ఏషియన్ గేమ్స్‌లో జావెలిన్ త్రో ఫైనల్లో 88.06 మీటర్లు విసిరి చరిత్ర సృష్టించిన నీరజ్ స్వర్ణం గెలవడం ద్వారా ఒక్కసారిగా హీరోగా మారిపోయాడు. ఇప్పటికీ 88.06 మీటర్ల ప్రదర్శన అతని అత్యుత్తమ ప్రదర్శనగా ఉంది.

ఆ తర్వాత 2018లోనే జరిగిన కామన్‌వెల్త్ గేమ్స్‌లోనూ అద్భుత ప్రదర్శన కనబరిచిన నీరజ్ చోప్రా 86.47 మీటర్లు విసిరి మరోసారి స్వర్ణం గెలిచి అందరి దృష్టిని ఆకర్షించాడు.

## చరిత్ర సృష్టించిన భజరంగ్ పూనియా..
# భారత్‌కు మరో పతకం



టోక్యో: టోక్యో ఒలింపిక్స్‌లో భజరంగ్ పూనియా చరిత్ర సృష్టించాడు. అరంగేట్రం ఒలింపిక్స్‌లోనే కాంస్యంతో అదర గొట్టాడు. రెజ్లింగ్ 65 కేజీల ఫ్రీస్టైల్ విభాగంలో సెమీస్‌లో ఓడినప్పటికి కాంస్య పతక పోరులో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించాడు. తన ప్రత్యర్థి కజకిస్తాన్‌కు చెందిన రెజ్లర్ దౌలత్ నియాజ్‌బెకోవ్‌కు కనీస అవకాశం ఇవ్వకుండా 8-0 తేడాతో చిత్తుగా ఓడించాడు. ఉడుం పట్టు అంటే ఏంటో ప్రత్యర్థికి రుచి చూపించిన భజరంగ్ తన కాంస్యంతో టోక్యో ఒలింపిక్స్‌లో భారత్‌కు ఆరో పతకాన్ని అందించాడు. అంతేగాక ఒలింపిక్స్‌లో రెజ్లింగ్ విభాగంలో దేశానికి పతకం అందించిన ఆరో రెజ్లర్‌గా నిలిచాడు. ఇదే ఒలింపిక్స్‌లో రవి కుమార్ దహియా రజతం గెలవగా.. తాజాగా భజరంగ్ కాంస్యం గెలిచాడు. ఇంతకముందు కేడీ జాదవ్(కాంస్యం), సుశీల్ కుమార్ (కాంస్యం, రజతం), సాక్షి మాలిక్( కాంస్యం), యోగేశ్వర్ దత్(కాంస్యం), రవి దహియా(రజతం) గెలిచారు. మ్యాచ్ విషయానికి వస్తే.. ఫస్ట్ పీరియడ్‌లో భజరంగ్ మొదట ఓ పాయింట్ సాధించాడు. రెండుసార్లు వరల్డ్ చాంపియన్‌షిప్‌లో మెడల్ కొట్టిన దౌలత్.. ఈ మ్యాచ్‌లో భజరంగ్‌కు గట్టి పోటీ ఇచ్చాడు. ఫస్ట్ పీరియడ్ ముగింపులో మరో పాయింట్‌ను భజరంగ్ తన ఖాతాలో వేసుకున్నాడు. దీంతో ఆ పీరియడ్‌లోకి అతనికి 2-0 లీడ్ వచ్చింది. సెకండ్ పీరియడ్ కూడా రసవత్తరంగా సాగింది. అయితే ఆ పీరియడ్ ఆరంభంలోనే భజరంగ్ రెండు పాయింట్లు సాధించాడు. ఆ తర్వాత వరుసగా రెండేసి పాయింట్లను రెండు సార్లు సాధించిన పూర్తి ఆధిపత్యాన్ని నెలకొల్పాడు. ఆ పీరియడ్‌లో ఆరు పాయింట్లు గెలిచాడు. కాగా భజరంగ్ కాంస్యంతో టోక్యో ఒలింపిక్స్‌లో భారత పతకాల సంఖ్య ఆరుకు చేరింది. ఇప్పటివరకు భారత్‌కు 2 రజతాలు, 4 కాంస్య పతకాలు వచ్చాయి.

### అమరావతి ఐకాస ర్యాలీకి అనుమతిలేదు : గుంటూరు ఐజీ

అమరావతి: రాజధాని రైతుల ఉద్యమం 600 రోజులకు చేరిన సందర్భంగా అమరావతి ఐకాస రేపు తలపెట్టిన ర్యాలీకి అనుమతి లేదని గుంటూరు రేంజ్ ఐజీ త్రివిక్రమవర్మ తెలిపారు. కొవిడ్ దృష్ట్యా ర్యాలీకి అనుమతి సాధ్యం కాదని స్పష్టం చేశారు. అదే సమయంలో 3 రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ర్యాలీకి కూడా అనుమతి ఇవ్వలేదన్నారు. జాతీయ విపత్తు నిర్వహణ చట్టం అమల్లో ఉన్నందున 50 మంది కంటే ఎక్కువ మంది పాల్గొనే కార్యక్రమాలకు అనుమతి ఇవ్వలేమని తేల్చి చెప్పారు. రెండు వర్గాలు ప్రదర్శనలు నిర్వహిస్తే శాంతిభద్రతల సమస్య కూడా తలెత్తే అవకాశం ఉందన్నారు. గొడవలు జరిగే అవకాశం ఉందని నిఘావర్గాల నుంచి సమాచారం వచ్చినట్టు చెప్పారు. అందుకే ఎట్టి పరిస్థితుల్లో ఎవరికీ అనుమతి సాధ్యం కాదన్నారు. ఎవరికి వారు తమ శిబిరాల్లో నిరసన కార్యక్రమాలు చేసుకోవాలని సూచించారు.

# శుభ్రం చేసిన వ్యర్థాలను వెంటవెంటనే తొలగించండి

**- జివిఎంసి కమిషనర్ డా.జి.సృజన**



విశాఖపట్నం : రోడ్లు, కాలువలు శుభ్రం చేసిన వ్యర్థాలను వెంటవెంటనే డంపింగ్ యార్డు కు తరలించాలని జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన శానిటరీ అధికారులను ఆదేశించారు. శనివారం ఆమె నాలుగవ జోన్ 36 వ వార్డు రంగిరీజు వీధి, జాలారి పేట, ఎవిఎన్ కాలేజి తదితర ప్రాంతాలలో పర్యటించారు. జాలరిపేట నుండి ఎవిఎన్ కాలేజి రోడ్డులో స్వీపింగ్ సరిగా చేయలేదని, కాలువలు శుభ్రపరచి వ్యర్థాలను పోగులుగా ఉండడం గమనించి శానిటరీ ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. చెత్త పోగులను వెంటవెంటనే తొలగించి డంపింగ్ యార్డుకు తరలించాలని ఎఎంఒహెచ్ ను ఆదేశించారు. రోజూ డోర్ టు డోర్ చెత్త సేకరణ, మలేరియా పై సిబ్బంది అవగాహన కల్పించడం జరుగుతుందా అని ఆరాతీయగా, ప్రతీ రోజూ పారిశుధ్య సిబ్బంది చెత్త తీసుకుంటున్నారని, మలేరియా విభాగం వారు వారంలో 2 రోజులు మలేరియాపై అవగాహన కల్పిస్తున్నారని స్థానికులు కమిషనర్ కు వివరించారు. వార్డులో మలేరియా, డెంగ్యూ కేసులు ఎన్ని ఉన్నాయని, కేసులు పెరగకుండా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ ను, మలేరియా సిబ్బందిని ఆదేశించారు. ఇపిడిసిఎల్ వారు విధ్యుత్ వైర్లకు అడ్డంగా ఉన్న చెట్లు కొమ్మలను తొలగించి వ్యర్థాలను అక్కడే వదిలేస్తున్నారని, వ్యర్థాలను వెంటనే తొలగించనందుకు ఇపిడిసిఎల్ వారి నుండి అపరాధ రుసుం వసూలు చేసి, వారికి నోటీసులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. పారిశుధ్య సిబ్బంది బయోమెట్రిక్ హాజరు ఉన్నప్పుడే తడి-పొడి చెత్త మరియు ప్రమాదకరమైన చెత్త గురుంచి వారికి అవగాహన కల్పించి, చెత్తను వేరు వేరుగా తీసుకోవాలని తెలియజేయాలన్నారు. బీచ్ రోడ్డులో వాకర్స్ చేతిలోని పెంపుడు కుక్కలను రోడ్లపై మలమూత్రం చేయంచడం గమనించి వారిని మందలించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి కె.ఎస్.ఎల్.జి.శాస్త్రి, నాలుగవ జోనల్ కమిషనర్ బి.వి.రమణ, కార్యనిర్వాహక ఇంజినీరు చిరంజీవి, ఎఎంఒహెచ్ డా. కిషోర్, ఉప కార్యనిర్వాహక ఇంజినీరు వీరయ్య, శానిటరీ సూపర్వైజర్ శ్రీనివాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ కామేశ్వర రావు.



# కేంద్ర ఆర్థికశాఖ మంత్రికి ఘన స్వాగతం



శ్రీకాకుళం : కేంద్ర ఆర్థిక శాఖామాత్యులు శ్రీమతి నిర్మలా సీతారామన్ కు ఘన స్వాగతం లభించింది. జిల్లా పర్యటనలో భాగంగా శనివారం పొందూరులోని ఆంధ్ర ఫైన్ ఖాదీ కార్మిక అభివృద్ధి భవనానికి ముందుగా ఆమె చేరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం, రాజ్యసభ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, జి.వి.ఎల్. నరసింహా రావు,ఉత్తరాంధ్ర శాసన మండలి సభ్యులు పి.వి.ఎన్. మాధవ్, దువ్వాడ శ్రీనివాస్,ఎచ్చెర్ల శాసన సభ్యులు గొర్లె కిరణ్ కుమార్, వీవర్స్ సెల్ రాష్ట్ర సభ్యులు బండారు జై ప్రతాప్ కుమార్,కేంద్ర అదనపు కార్యదర్శి సంజీవ్ కౌశిక్,ఖాదీ గ్రామ పరిశ్రమ కమీషన్ ఆర్థిక సలహాదారు ఆషిమా గుప్త,జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్, ఎస్.పి అమిత్ బర్దార్,టెక్కలి సబ్ కలెక్టర్ వికాస్ మర్మాట్, సంయుక్త కలెక్టర్ ఆర్.శ్రీరాములునాయుడు కేంద్ర మంత్రికి పుష్పగుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆంధ్ర ఫైన్ ఖాదీ కార్మిక అభివృద్ధి సంఘం భవన ఆవరణలో గల జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలను, నూలు మాలను వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో ఖాదీ పరిశ్రమ సంచాలకులు ఎస్.రఘు, సౌత్ జోన్ డిప్యూటీ సి.ఇ. ఓ ఆర్.ఎస్.పాండే, బి.సి.కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు జి.రాజారావు, ఆంధ్ర ఫైన్ ఖాదీ కార్మిక అభివృద్ధి సంఘం అధ్యక్షులు జి.కె.ప్రసాదరావు, కార్యదర్శి దండ వెంకటరమణ, గ్రామ సర్పంచ్ రేగిడి లక్ష్మి , ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకూర్మంను సందర్శించిన కేంద్ర మంత్రి



శ్రీకాకుళం : కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శ్రీకూర్మం పుణ్యక్షేత్రాన్ని శనివారం సందర్శించారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం సాయంత్రం సందర్శించారు. కేంద్ర ఆర్థిక మంత్రి తో పాటు రాష్ట్ర మంత్రులు బుగ్గన రాజేంద్రనాథ్ , పార్లమెంట్ సభ్యులు శాసనమండలి సభ్యులు మాధవ్, జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, ఎస్పి అమిత్ బర్ధార్, జాయింట్ కలెక్టర్లు సుమిత్ కుమార్, హిమాంషు కౌశిక్, సబ్ కలెక్టర్ వికాస్ మర్మట్, దేవదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ అక్రిడిటేషన్లు మంజూరు చేయండి

**జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో కలెక్టర్ ఎ. మల్లిఖార్జున**

**తొలి రెండు జాబితాల్లో కలిపి 474 కార్డుల జారీకి కమిటీ ఆమోదం**



విశాఖపట్టణం : ఎలక్ట్రానిక్ మీడియా, పత్రికా రంగానికి చెందిన అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ఛైర్మన్ ఎ. మల్లిఖార్జున సంబంధింత అధికారులను ఆదేశించారు. జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు మంజూరు చేయుట నిమిత్తం ఏర్పాటు చేసిన జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన అధ్యక్షతన జరిగింది. దీనిలో భాగంగా ముందుగా ఆంధ్రప్రదేశ ప్రభుత్వం విడుదల చేసిన జీవో. నెం.142లో పేర్కొన్న నిబంధనలు, అర్హతలపై సుదీర్ఘంగా చర్చించారు. ముందుగా ఆన్‌లైన్ ప్రక్రియ ద్వారా స్వీకరించిన దరఖాస్తులు, పరిశీలన ప్రక్రియ గురించి సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు వి. మణిరామ్ కమిటీకి వివరించారు. కొంతమంది అర్హత కలిగినప్పటికీ సంబంధిత పత్రాలు ఆన్‌లైన్లో సమర్పించలేదని కమిటీకి తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్, కమిటీ ఛైర్మన్ వారందరికీ తగిన సమయం ఇచ్చి సంబంధిత ధృవపత్రాలు సమర్పించుకోమని చెప్పాలని సమాచార శాఖ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు పలు అంశాలపై చర్చించారు. అనంతరం కలెక్టర్, కమిటీ ఛైర్మన్ ఎ. మల్లిఖార్జున మాట్లాడుతూ తొలి రెండు జాబితాల్లో కలిపి మొత్తం 474 మంది అక్రిడిటేషన్లకు అర్హత సాధించారని పేర్కొన్నారు.ఈ దఫాలో పత్రికా రంగానికి సంబంధించి 291 మందికి, ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించి 183 మందికి అక్రిడిటేషన్ల మంజూరు చేస్తున్నట్లు వివరించారు. మిగిలిన వారు నిర్ణీత గడువులోకా సంబంధిత పత్రాలు సమర్పించాలని ఈ సందర్భంగా చెప్పారు. తదుపరి సమావేశం ఆగస్టు 20వ తేదీన నిర్వహించనున్నామని ఈ లోగా అర్హత ఉండి కూడా సరైన దరఖాస్తులు సమర్పించని వారు నిర్ణీత గడువులోగా సంబంధిత పత్రాలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. వారి దరఖాస్తులు పరిశీలించి తదుపరి సమావేశంలోగా నివేదిక సమర్పించాలని సమాచార శాఖ ఉప సంచాలకులకు సూచించారు.

సమావేశంలో అక్రిడిటేషన్ కమిటీ మెంబర్ కన్వీనర్, సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు వి. మణిరామ్, సభ్యులైన డీఎం బీహెచ్‌వో పి.ఎస్. సూర్యనారాయణ, హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు, ఏపీఎస్ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ బి. అప్పలనాయుడు, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ సునీత, ఏసీటీవో పి. శ్వేత, సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ ఇంద్రావతి తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS ., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com